## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ
لِتَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ۭ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

సంపుటి: **10**
సంచిక : **4**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**23 జనవరి 2025 క్రీ, శ. 23 సులహ్ 1404 హి, శ.**
**22 రజబ్ 1446 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

ఎలాంటి ప్రయత్నాలు చేయని వ్యక్తి దుఆలు కూడ సరిగా చేయలేడు. పైగా దేవుని పరీక్షించాలని చూస్తుంటాడు. అందుకే దుఆ చేయుటకు ముందు అన్ని రకాలుగా ప్రయత్నించాలి. దుఆ అర్థము ఇదే. అందుకే మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి. కావున దుఆ చేసిన తరువాత మరల ప్రయత్నాలు చేయవలసిన అవసర ఏముందని? వాదించే వారు ఈ సందర్భమును ఒక్కసారి ఆలోచించాలి. దుఆయే ఒక గోప్యమైన క్రియాశీలతని, దాని ద్వారనే ఇతర క్రియాశీల మార్గాలు తెరుచుకుంటాయని భావించని వారందరు మూర్ఖపు ఆలోచనలు చేయువారే. అందుకే ఇయ్యాక నఅబుదు అను దుఆ పదం ఇయ్యాక నస్తయీన్‌కు ముందుకు వచ్చి ఈ విషయాన్నే వివరముగా తెలియ జేయడం జరిగింది.మొత్తానికి మనం సాధరణముగా దేవుని సాంప్రదాయంను చూస్తూనే ఉంటాము. అతడే మార్గాలను తెరుచును. చూడండి దాహంను తీర్చుటకు మంచినీటిని, ఆకలిని తీర్చుటకు అహారాన్ని స్వయముగా అతడే ఏర్పాటు చేసినాడు. కాని ఇవి కూడ క్రియాశీలతను ఆధారము చేసుకొనియే ఏర్పాటు చేసెను. కావున ఈ క్రీయశీల పరంపర నిర్విర్యామంగా కొనసాగుతూనే ఉంది. పైగా ఈ మానవక్రీయశీలత తప్పనిసరి. ఎందుకనగా అల్లాహ్ తాలాకు రెండు పేర్లు గలవు. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ గారు తెల్పినట్లు కానల్లాహు అజీజన్ హకీమఅ. (నిసా: 159). అందరి మన్ననలు పొందినవాడు, అందరి పనులు చేసిపెట్టును. వివేకవంతమైనవాడు. అనగా మయస్ఫూర్తిని ఆధారము చేసుకొని సరైన విధానములో , చక్కగా చేసిపెట్టును. చూడండి పశుపక్షాదులన్ని రకరకాల ప్రత్యేకతలను కల్గి ఉంటాయి........... అకారణముగా మలము వచ్చునట్లు లేదా మంచినీరు లేకుండానే దాహం తీర్చునట్లు ఏర్పాట్లు చేయుశక్తి అల్లాహ్‌కు ఉన్నప్పటికి అతడు తన అద్భుత శక్తులను మీకు పరిచయం చేయాలని భావించాడు. ఎందుకనగా ఏ స్థాయి మేరకు అద్భుత మహిమలను గూర్చి అవగాహన, పరిజ్ఞానము మానవునికి ఉండునో ఆ స్థాయి మేరకు మానవుడు దేవుని విశిష్టతలను గూర్చి అవగహాన పెంచుకొని అతని సామిప్యంను పొందుటకు అర్హుడగును. వైద్యపరంగా, శాస్త్రవేత్తల పరంగా అన్వేషకులకు చాలా ప్రత్యేకతలు తెలిసివచ్చును.

**ఒక వస్తువు ప్రత్యేకతను తెలుసుకొనుటయే విజ్ఞానమనదును:**

విజ్ఞానమనగా ఏమిటి?. వస్తువుల ప్రత్యేకతలను తెలుసుకోవడమే విజ్ఞానమ నబడును. నక్షత్రాలు, గ్రహాలు విశాల విజ్ఞాన శాస్త్రములు ఒకవేళ ప్రభావంను కల్గి ఉండకపోతే దేవుని విశిష్టతలపై విశాస్వం తీసుకరావడం మానవునికి కష్టతరం.

ఇదొక వాస్తవము. వస్తువుల ప్రత్యేకతను తెలుసుకోవడమే మన విజ్ఞానానికి మూలం. మనం విజ్ఞానమును నేర్చుకోవడమే దీని ఉద్దేశం. ఈ పరిజ్ఞానమునే విజ్ఞత అని కూడ అంటారు. అందుకే వమన్ యుతల్ హిక్మత ఫఖద్ ఊతియ ఖైరన్ కసీర (బఖ్రాహ్: 270).

**ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ ఉద్దేశం:**

ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమ లక్ష్యమేమనగా, దుఆ చేయునప్పుడు మున్అమ్ అలైహింల సిద్ధాంతాలను, స్వభావాలను, సుగుణాలను అలవర్చుకోవడం. సాధ్యమైనంత వరకు మానవుడు సిద్ధాంత పరంగా, సుగుణాల పరంగా ఆచరణాత్మకముగా వ్యవహరించాలి.సాధ్యమైనంత వరకు మానవుడు తన శక్తులను ప్రయోగించనంత వరకు అభివృద్ధి చెందలేడనే విషయాన్ని మనం చూస్తూనే ఉంటాము. లేదా వారిని వారి పని నుండి వేరు చేసి, అలవాటు లేని మరొక పనిని వారికి అప్పగించినచో వారు ఆ మార్గములో అభివృద్ధి సాధించేరు.

ఒకవేళ ఎవరైన నాలవై రోజుల పాటు చీకటిలోనే ఉన్నచో వారి కంటి చూపు కూడ మందగించును. అందుకే ముందుగా తమ శక్తులను స్వాభావిక పరంగా ఉపయోగించుకున్నచో శక్తులు అధికమవును. సాధ్యమైంత వరకు క్రీయాశీల శక్తులను ఉపయోగించుకున్నచో దేవుని శుభములు అందునని నా అనుభవం తెలుపుతుంది. అనగా ముందుగా సిద్ధాంతపరమైన, సుగుణాలకు అనుగుణమైన కర్మలను సంస్కరించుకోవలెను. ఆ తరువాత ఇహ్‌దనస్సిరాతల్ ముస్తఖీమ అనే దుఆను చేయాలి. అప్పుడే పూర్తి స్థాయిలో ప్రభావం బహిర్గతమగును. (మల్ఫూజాత్, పేజి 106)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఏ ముసల్మానుడైన ఏదైన మొక్కను నాటి నప్పుడు లేదా వ్యవసాయం చేసినప్పుడు వాటి (పొలాలు మరియు పండ్ల చెట్ల) నుండి పశుపక్షాదులు గాని లేక మానవులు గాని తిన్నచో అట్టి ముసల్మాను వ్యక్తికి దాని వలన పుణ్య ఫలము లభిస్తుంది."

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు పశువుల కావల కోసం కాకుండా తన ఇష్టంమేరకు కుక్కను పెంచుకుంటారో, అట్టి వారి పుణ్యం ప్రతి రోజు ఒక కీరదోస కాయంత తగ్గుతు పోతుంది. "

■ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు మేకల కాపల కోసం కాకుండా కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు వారి పుణ్య ఫలములో నుండి ఒక కీరదోసకాయ ఫలము తగ్గిపోతుంది.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అబ్దుల్లా బిన్ ఉబయ్ కొడుకు ఈ విషయాలన్నింటిని మరియు హ్ర్రజత్ ఉమర్ రజి యొక్క విన్నపాన్ని గురించి తెలుసుకున్నప్పుడు, అతను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా అన్నాడు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీకు అందిన వార్తల కారణంగా మీరు నా తండ్రిని చంపివేయాలని అనుకుంటే, మీరు నాకు ఆజ్ఞ ఇవ్వండి. అల్లాహ్ ప్రమాణం! ప్రజలు ఈ సమావేశాన్ని విడిచిపెట్టడానికి ముందే నేను అతని తలను మీ వద్దకు తీసుకువస్తాను.

దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: "ఓ అబ్దుల్లా! నేను అతన్ని చంపాలని అనుకోలేదు, అలా చేయమని ఎవరినీ ఆదేశించలేదు. అతను మన మధ్య ఉన్నంత వరకు మేము ఖచ్చితంగా అతని పట్ల దయతో వ్యవహరిస్తాము.

హ్ర్రజత్ జైద్ బిన్ అక్రమా రజి ఇలా తెలిపారు. కొంత సమయం తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నుండి ఆ స్థితి వెళ్ళిపోయింది. అప్పుడు హుజూర్ (స) నా చెవులను పట్టుకున్నారు. ఆ సమయంలో నేను నా స్వారీపై ఉన్నాను. చివరికి నేను కూర్చున్న నా సీటు నుండి లేచే వరకు పవిత్ర ప్రవక్త నా చెవిని పట్టుకున్నారు. ఆపై ఇలా చెప్పారు, 'ఓ యువకుడా!, నీ చెవులు విశ్వసనీయంగా పనిచేశాయి. మరియు అల్లాహ్ నీ నిజాయితీకి సాక్ష్యమిచ్చాడు, అంటే, దైవవాణి ఆ విషయాన్ని తెలియజేయడానికే అవతరించింది.

యూద పండితుడైన జైద్ బిన్ లుసైత్ ఇలా అన్నాడు, "పవిత్ర ప్రవక్త గురించి నాకు సందేహాలు ఉన్నాయి, కానీ ఇప్పుడు వారు (స) నిజంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిజమైన ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. ఈ రోజు నేను ఇస్లాం స్వీకరించినట్లే." ఈ ఘటన తర్వాత తాను ఇస్లాంను మనస్ఫూర్తిగా స్వీకరించానని చెప్పాడు.

మురైసీ యుద్ధ స్థితి గతులు మరియు సంఘటనల ప్రస్తావన మరియు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులు మరియు ఫలస్తీనాకు చెందిన ముసల్మానుల కొరకు దుఆల ప్రస్తావన.

అహ్మదీయులు ఇప్పుడు ఆ ప్రాంతంలో రెండుసార్లు నష్టపోయారు: ఒకసారి వారి జల్సా సమయంలో మరియు ఇప్పుడు ఈ సంఘటనలో. అయినా వారి విశ్వాసం ఏ మాత్రం వమ్ము కాలేదు. అల్లాహ్ దయ వల్ల వారు తమ విశ్వాసంలో దృఢంగా ఉన్నారు. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు తాము దీనిని భరిస్తామని వారు చెప్పారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దయ మరియు ఆశీర్వాదాలను ప్రసాదించుగాక, అహ్మదీయులను అతని రక్షణలో ఉంచి, ప్రత్యర్థులను శిక్షించుగాకా!.

గౌరవనీయులైన చౌదరి అబ్దుర్ రహ్మాన్ సాహిబ్ కుమారుడు డాక్టర్ జకౌర్ రహ్మాన్ సాహిబ్ షహీద్ మరియు మలిక్ బషీర్ అహ్మద్ సాహిబ్ గారి భార్య సయీదా బషీర్ సాహిబా గార్ల విశిష్టతల ప్రస్తావన మరియు జనాజ నమాజ్ ప్రకటన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్ర్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 ఆగష్టు 2024, ( 09 జహూర్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

జల్సా సలానాకు ముందు, మురైసి యుద్ధానికి సంబంధించిన ఘటనలు ప్రస్తావించబడ్డాయి. ఆం హ్ర్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అబ్దుల్లా బిన్ ఉబయ్ దుర్భరమైన వ్యాఖ్యలు చేశారని మరియు అతడు కపట విధానాలను ప్రదర్శించాడని పేర్కొనడం జరిగింది. హ్ర్రజత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఈ ఘటన గురించి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఇలా వ్రాశారు: "ఈ యుద్ధం ముగిసిన తరువాత ఆం హ్ర్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మురైసీలో కొన్ని రోజులు ఉన్నారు. అయితే, ఈ బసలో, కపట విశ్వాసుల వలన ఒక అవాంఛనీయ సంఘటన జరిగింది, ఇది దాదాపు బలహీన ముస్లింల మధ్య అంతర్యుద్ధానికి దారితీసినట్లు అయినది. అయినప్పటికీ, ఆం హ్ర్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయస్ఫూర్తి మరియు అయస్కాంత ప్రభావం ముస్లింలను ఈ దుశ్చర్య యొక్క ప్రమాదకరమైన ఫలితాల నుండి రక్షించింది. ఈ ఘటన ఇలా గలదు. జహ్జా అనే హ్ర్రజత్ ఉమర్ రజి సేవకుడు మురైసీలోని ఒక చెలిమ వద్దకు కొంచెం నీరు తీసుకురావడానికి వెళ్ళాడు. యాదృచ్ఛికంగా, అన్సార్ల వర్గంలో ఉన్న సినాన్ అనే మరొక వ్యక్తి కూడా అదే సమయంలో ఆ చెలిమ వద్దకు వచ్చాడు. ఈ ఇద్దరు వ్యక్తులు అజ్ఞానులు మరియు మందబుద్ధిగలవారు. ఆ చెలిమ వద్ద వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది, మరియు జహ్జా సినాన్‌ను కొట్టాడు. అంతే, అప్పుడు సినాన్ గట్టి గట్టిగా అరవడం ప్రారంభించాడు. 'ఓ అన్సార్ ప్రజలారా! నా సహాయానికి రండి, నేను కొట్టబడ్డాను అని అరిచాడు. సినాన్ తన జాతి ప్రజలను సహాయం కోసం పిలవడాన్ని చూసిన జహ్జా కూడ తన తెగవారిని తన సహాయం కోసం పిలిచాడు.అనగా ఓ ముహాజిరులారా! పరుగెత్తుక రండి!. అన్సార్ మరియు ముహాజిర్లలో ఎవరెవరికి ఈ అరుపులు వినిపించాయో వారందరు ఖడ్గాలు చేత పట్టుకోని ఆ చెలిమ వైపు పరుగెత్తారు. చూస్తుండగానే అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. కొంతమంది అజ్ఞాన యువకులు ఒకరిపై ఒకరు దాడి చేసుకొనుటకు సిద్ధమైనారు. అయితే కొంతమంది తెలివైన మరియు విశ్వాసపాత్రులైన ముహాజిరిన్ మరియు అన్సార్‌లు సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు, వారు వెంటనే ప్రజలను విడదీసి వారి మధ్య రాజీ కుదిర్చినారు.ఆం హ్ర్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వార్త తెలిసినప్పుడు, ఇది అజ్ఞాన ప్రవర్తనకు నిదర్శనమని మరియు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విధంగా వ్యవహారం సద్దుమణిగింది. అయితే, ఈ సంఘటన గురించిన వార్త ఈ యుద్ధంలో ఉన్నటు వంటి అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్‌కు తెలియగానే, ఈ దుర్మార్గుడు అల్లరులను పునరుద్ధరించాలని భావించాడు. అతడు ఆం హ్ర్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులకు వ్యతిరేకముగా

తన మిత్రులను రెచ్చగొట్టాడు. ఈ క్రమంలోనే అతడు ఇలా అన్నాడు. 'ఇదంతా మీ స్వంత తప్పు, ఈ అపరిచితులకు ఆశ్రయం కల్పించి, వారిని మీపై పాలించడానికి అనుమతించింది మీరే. కావున ఇప్పటికైన వారితో మీరు మీ మద్దతును ఉపసంహరించు కోవడానికి మీకు ఇంకా అవకాశం ఉంది. ఫలితముగా వారే స్వయముగా వెళ్ళిపోతారు. అని అన్నాడు. అంతేగా ఆ ఈ దౌర్భాగ్యుడు ఇలా కూడ పలికాడు. **ల ఇన్ రజఅనా ఇలల్ మదీనతి ల యుఖ్రిజన్నల్ అఅజ్జు మిన్‌హల్ అజల్. (మునాఫిఖూన్:9)** అనగా ఇప్పుడు మనం మదీనాకు చేరుకున్న తరువాత, అత్యంత గౌరవనీయమైన వ్యక్తి లేదా ప్రజలు నగరం నుండి అత్యంత అవమానకరమైన వ్యక్తిని లేదా ప్రజలను బహిష్కరిస్తారు. ఆ సమయంలో, జైద్ బిన్ అర్కమా రజి అనే ముస్లిం యువకుడు అక్కడే ఉన్నాడు . అబ్దుల్లా నోటి నుండి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఈ మాటలు విన్నప్పుడు, అతను కలత చెందాడు మరియు ఈ సంఘటన గురించి తన పిన్నాన్న ద్వారా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాడు. ఆ సమయంలో, హజ్రత్ ఉమర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూర్చున్నారు మరియు ఈ మాటలు విన్నప్పుడు, వారు రజి ఆవేశం మరియు కోపంతో రగిలిపోయారు. వారు రజి హుజూర్ (స)ను ఇలా వేడుకున్నారు. 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఆ కపట మరియు విద్రోహ వ్యక్తి తల నరికివేయుటకు నాకు అనుమతి ఇవ్వండి. అందుకు హుజూర్ (స) స్పందిస్తూ, 'ఉమర్! వదిలి వెయ్యుము. ముహమ్మద్ తన అనుచరులను చంపేశాడనే వార్తను ప్రజలు ప్రచారం చేయడాన్ని నీవు ఇష్టపడుతున్నావా?' అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) అబ్దుల్లా బిన్ ఉబయ్ మరియు అతని అనుచరులను పిలిచి, ఈ విషయం గురించి వారిని విచారించారు. తామంతా అలాంటి మాటలు అనలేదని వాపోయారు. అన్సార్లలోని కొందరు కూడా మధ్యవర్తిత్వం వహించి, 'బహుశా జైద్ బిన్ అర్కమ్ పొరబడి ఉండవచ్చు' అని అన్నారు. అప్పుడు హుజూర్ (స) అబ్దుల్లా బిన్ ఉబయ్ మరియు అతని అనుచరుల ప్రకటనను అంగీకరించారు మరియు జైద్ రజి మాటను ఖండించారు. అందుకు జైద్ రజి తీవ్ర దుఃఖానికి గురైనారు. అయితే జైద్ రజి యొక్క ధృవీకరణలో ఖురాన్ సూక్తులు అవతరించాయి. మరియు కపటులు అబద్ధీకులుగా ప్రకటించబడ్డారు. అప్పుడు హుజూర్ (స) అబ్దుల్లా బిన్ ఉబయ్ మరియు అతని అనుచరులను పిలిపించి, ఈ ధృవీకరణను తెలియజేశారు. మరియు హజ్రత్ ఉమర్ రజిను వెంటనే బయలుదేరమని ఆదేశించారు. అది మధ్యాహ్న సమయం, సాధారణంగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో బయలుదేరరు, ఎందుకంటే, అరేబియాలోని వాతావరణం కారణంగా, అది తీవ్రమైన వేడిగా ఉండే సమయం మరియు ఈ సమయంలో ప్రయాణించడం చాలా కష్టం. అయితే, ప్రబలంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా, హుజూర్ (స) వెంటనే బయలుదేరడం ఉత్తమమని భావించారు. అందువల్ల, హుజూర్ (స) ఆదేశం ప్రకారం, ముస్లిం సైన్యం వెంటనే బయలుదేరడానికి సిద్ధమైంది. బహుశా ఈ సందర్భంలోనే ఔస్ తెగకు చెందిన ప్రముఖుడైన ఉసైద్ బిన్ హుజైర్ అన్సారీ, దైవ ప్రవక్త సన్నిధికి చేరుకోని, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు సాధారణంగా ఈ సమయంలో కవాతు చేయరు. ఈరోజు ఏమైంది?' అని అడిగారు. అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'ఉసైద్! అబ్దుల్లా బిన్ ఉబయ్ మాటలు మీరు వినలేదా?. అతను "మేము మదీనాకు చేరుకున్న తర్వాత, అత్యంత గౌరవనీయమైన వ్యక్తి నీచమైనవారిని తరిమివేస్తాము." అని పలికాడు. అప్పుడు ఉసైద్ నిర్మొహమాటంగా ఇలా అన్నాడు. ' ఓ అల్లాహ్ ప్రవక్తా! నిశ్చయంగా మీరు అబ్దుల్లాను మదీనా నుండి తరిమివేయవచ్చు. దేవుని ప్రమాణం! మీరు అత్యంత గౌరవనీయులు మరియు అత్యంత అవమానకరమైనవాడు అతడే.' ఉసైద్ మరల ఇలా అన్నాడు. 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీ రాకకు ముందు అబ్దుల్లా బిన్ ఉబయ్ తన ప్రజలలో చాలా గౌరవించబడ్డాడని మరియు వారు అతనిని రాజుగా అంగీకరించబోతున్నారని మీకు తెలుసు, కానీ మీరు వచ్చిన తరువాత అవి మట్టిలో కలిసిపోయాయి. ఈ కారణంగా, అతని మనసులో మీ పట్ల అసూయను కలిగి ఉన్నాడు. అతని అర్థంలేని మాటలు పట్టించుకోకండి మరియు అతనిని క్షమించండి."

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 559-561)**

మరొక కథనంలో ఇలా గలదు. అబ్దుల్లా బిన్ ఉబయ్ కొడుకు ఈ విషయాలన్నింటిని మరియు హజ్రత్ ఉమర్ రజి యొక్క విన్నపాన్ని గురించి తెలుసుకున్నప్పుడు, అతను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా అన్నాడు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీకు అందిన వార్తల కారణంగా మీరు నా తండ్రిని చంపివేయాలని అనుకుంటే, మీరు నాకు ఆజ్ఞ ఇవ్వండి. అల్లాహ్ ప్రమాణం! ప్రజలు ఈ సమావేశాన్ని విడిచిపెట్టడానికి ముందే నేను అతని తలను మీ వద్దకు తీసుకువస్తాను. అల్లాహ్ ప్రమాణం! ఖజ్రజ్ ప్రజలలో తమ తల్లిదండ్రుల పట్ల మర్యాదగా వ్యవహరించడంలో నన్ను మించిన వారు లేరని మీకు కూడ తెలుసు. ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు నా తండ్రిని చంపమని వేరొకరిని ఆదేశిస్తే, నా మనస్సు నాపై ఆధిపత్యం వహించి మా తండ్రిని చంపిన వ్యక్తిని చంపకుండా ప్రజల మధ్య ఎందుకు తిరగనిస్తున్నావు? అని నన్ను క్షోభపెడుతుంది. అందువలన నేను ఎక్కడ అతనిని చంపి నరకంలో ప్రవేశిస్తానో అని నేను భయపడుతున్నాను. మరో మాటలో చెప్పాలంటే, ఎవరైనా నా తండ్రిని చంపినట్లయితే, నేను కోపంతో ఆ వ్యక్తిని చంపేయవచ్చును. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షమాపణ అత్యంత అద్భుతమైనది మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దయ అత్యంత అద్భుతమైనది అని అన్నాడు. ఆ మాటలు విన్న దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు:

"ఓ అబ్దుల్లా! నేను అతన్ని చంపాలని అనుకోలేదు, అలా చేయమని ఎవరినీ ఆదేశించలేదు. అతను మన మధ్య ఉన్నంత వరకు మేము ఖచ్చితంగా అతని పట్ల దయతో వ్యవహరిస్తాము.

అబ్దుల్లా ఇలా అన్నాడు: "ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! ఈ పట్టణ ప్రజలు నా తండ్రికి పట్టాభిషేకం చేయడానికి అంగీకరించారు. కాని అల్లాహ్ తాలా తమ నాయకుడిగా మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాడు. మరియు అతని స్థాయిని తగ్గించాడు. మీ ద్వారా మమ్మల్ని ఉన్నతీకరించాడు. అతని వద్దకు కొందరు వ్యక్తులు అతనిని తరచుగా సందర్శించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇప్పటికే ప్రబలంగా ఉన్న విషయాలను అతనికి గుర్తుచేస్తున్నారు. ఇలా అబ్దుల్లా బిన్ ఉబయ్ కుమారుడు పలికినాడు.

**(సుబులుల్ హుదా వ రిషాద్ సంపుటి 4, పేజి 348-350, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు: "అబ్దుల్లా బిన్ ఉబయ్ కుమారుని పేరు హబ్బాబ్, కానీ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పేరును మార్చి 'అబ్దుల్లా " అని నామకరణం చేశారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్(స), హజ్రత్ మిర్జా బషీర్అహ్మద్ రజిఎం.ఏ పేజి 561)**

ఏది ఏమైనప్పటికీ, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచనల మేరకు తిరుగు ప్రయాణం ప్రారంభించబడింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి: ఆ రోజు మిగిలిన భాగం, మొత్తం రాత్రి మరియు మరుసటి రోజు పగలు మొత్తం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరంతర ప్రయాణంలో గడిపారు. సూర్యుడు ప్రజలను ఇబ్బంది పెట్టడంతో, హుజూర్ (స) ప్రజలతో కలిసి శిబిరాలను ఏర్పాటు చేసుకున్నారు. హుజూర్ (స) నేలపైకి వాలిపోవడంతోనే నిద్రపోయారు. ఈ మొత్తం ప్రయాణంలో, కాలకృత్యాలకు మరియు నమాజ్ సల్పుటకు కాకుండా ఒక్క వ్యక్తి కూడా తన స్వారీ నుండి దిగలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వారీని ముందుకు వెళ్లమని మరియు దాని వెనుక కాళ్లపై కొరడాతో కొట్టేవారు. గడిచిన రోజు అబ్దుల్లా బిన్ ఉబయ్ చేసిన వాక్యలు ప్రజలు మర్చిపోవాలనే ఉద్దేశంతో హుజూర్ (స) ఈ సుదీర్ఘ ప్రయాణంను కొనసాగించారు. **(సుబులుల్-హుదా వ్రిషాద్, సంపుటి 4, పేజి 350, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్)**

హుజూర్ (స) ఒక రోజు మొత్తం ప్రయాణించారు. మరియు హజ్రత్ జైద్ బిన్ అర్కమా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన తన స్వారితో ప్రయాణించారు. హుజూర్ (స)కు వారి రజి ముఖము కనిపించు చుండెను. అయితే హుజూర్ (స) తమ స్వారీని వేగవంతం చేయడానికి తన మడమలను స్వారీకి తగిలించేవారు. ఫలితముగా అది వేగంగా ప్రయాణించేది. ఆ సమయంలో హుజూర్ (స)పై దైవవాణి అవతరించసాగింది. హజ్రత్ జైద్ బిన్ అర్కమా రజి ఇలా వివరించారు, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను. హుజూర్ (స)పై ఒక అశాంతి ఏర్పడింది, హుజూర్ (స) నుదుటిపై చెమటతో నిండిపోయింది, హుజూర్ (స) ప్రయాణిస్తున్న సవారీ యొక్క ముందు కాళ్లు దాదాపుగా కూలిపోయేంత భారంగా మారిపోయాయి. అనగా, అవి దాదాపు ముడుచుకపోసాగాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై దైవవాణి అవతరిస్తుందని నేను గ్రహించాను, ఎందుకంటే హుజూర్ (స) దైవవాణి అవతరిస్తున్న సమయంలోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుండాన్ని నేను చూశాను. నా నిజాయితీకి సాక్ష్యమిచ్చే సూక్తులు అవతరింపబడతాయని నేను ఆశాభావంతో ఉన్నాను. హజ్రత్ జైద్ బిన్ అక్కమా రజి ఇలా తెలిపారు. కొంత సమయం తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నుండి ఆ స్థితి వెళ్ళిపోయింది. అప్పుడు హుజూర్ (స) నా చెవులను పట్టుకున్నారు. ఆ సమయంలో నేను నా స్వారీపై ఉన్నాను. చివరికి నేను

కూర్చున్న నా సీటు నుండి లేచే వరకు పవిత్ర ప్రవక్త నా చెవిని పట్టుకున్నారు. ఆపై ఇలా చెప్పారు, 'ఓ యువకుడా!, నీ చెవులు విశ్వసనీయంగా పనిచేశాయి. మరియు అల్లాహ్ నీ నిజాయితీకి సాక్ష్యమిచ్చాడు, అంటే, దైవవాణి ఆ విషయాన్ని తెలియజేయడానికే అవతరించింది.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 354, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

మరొక కథనంలో, హజ్రత్ జైద్ బిన్ అర్కమా రజి ఇలా పేర్కొన్నారు. "నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ప్రయాణిస్తున్నాను మరియు నేను దుఃఖంతో తల దించుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వైపు వచ్చారు. హుజూర్ (స) మెల్లగా నా చెవిని పట్టుకున్నారు, ఆపై నవ్వారు. ఈ ఒక్క చిరునవ్వుకు బదులుగా, నాకు శాశ్వతమైన జీవితం లభించినా నాకు అంతటి ఆనందం కలిగేదికాదు. మరల ఇలా తెలిపారు. ఆ చిరునవ్వు చూసి నాకు చాలా ఆనందం కల్గింది. ఇది నా జీవితాంతంలో అత్యంత విలువైనది. మొత్తానికి మరల ఇలా తెలిపాడు: ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి నన్ను కలిసారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీతో ఏమనాన్నరు? అని అడిగారు. అందుకు నేను హుజూర్ (స) నాతో ఏమి మాట్లాడలేదు. కేవలం నా చెవిని పట్టుకున్నారు. మరియు నన్ను చూసి నవ్వారు అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు రజి నీకు అభినంధనలు అని నాతో అన్నారు. ఆ తరువాత నాకు హజ్రత్ ఉమర్ రజి కలిసారు. నేను వారికి కూడ హజ్రత్ అబూబకర్ రజికు ఇచ్చిన సమాధానంనే ఇచ్చాను.

**(సునన్ తిర్మిజి, అబువాబు తఫాసీరుల్ ఖుర్ఆన్ బాబ్ వ మిన్ సూరతుల్ మునాఫీఖీన్ హదీస్ 3313)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. మునాఫీఖీన్ అధ్యాయం అవతరించనప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జైద్‌ను పిలిపించారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ సూక్తులను చదివి వినిపించారు. ఆపై ఇలా అన్నారు. **ఇన్నల్లాహా ఖద్ సద్దఖక** అనగా అల్లాహ్ తాలా నీ సత్యతను బహిర్గతం చేశాడు.

**(బుఖారి కితాబుల్ తఫ్సీర్ బాబ్ ఖౌలహు వ ఇజా ఖీల లహుం తఅలౌ..... హదీస్ 4904)**

మొత్తానికి సూరహ్ అల్-మునాఫికూన్ అవతరించిన తర్వాత, హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ రజి ఇబ్న్ ఉబయ్ వద్ద నుండి వెళ్ళాడు కానీ అతనికి సలాంలు చేయలేదు. ఆ తరువాత ఔస్ బిన్ ఖౌలీ అతనిని దాటి వెళ్ళాడు కాని అతడు కూడ సలాంలు చేయలేదు. అది చూసిన ఇబ్న్ ఉబయ్ ఇలా అన్నాడు, "మీరిద్దరూ ఏమి కుమ్మక్కున్నారు?" ఇది విన్న ఈ ఇద్దరు సహచరులు అతని వద్దకు వెళ్లి, ఈ చర్యపై తీవ్రంగా మందలించారు మరియు నిందించారు, పవిత్ర ఖురాన్ అతని మాటలు తప్పు అని రుజువు చేసిందని చెప్పారు. ఔస్ బిన్ ఖౌలీ ఇలా అన్నాడు, "మీరు మీ చేష్టలను విడిచిపెట్టి, అల్లాహ్ నుండి పశ్చాత్తాపాన్ని కోరుకునే వరకు నేను మీ గురించి మళ్లీ మాట్లాడను. మీరు మీ స్వంత జాతి నాయకుడిని గురించి ఇలా తప్పు మాట్లాడుతారా? అని మేము జైద్ బిన్ అర్కమ్‌ను పదే పదే మందలిస్తూ వచ్చాము. శపించాము. కాని జైద్ యొక్క సత్యసంధత వెలుగులోకి వచ్చింది. మీ అబద్ధాల మీద ఖురాన్ వాక్యాల ముద్ర వేయబడింది. **(కితాబుల్ ముఘాజి వఖ్ది సంపుటి 1, పేజి 356, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులను బయలుదేరమని ఆదేశించినప్పుడు, అబ్దుల్లా బిన్ ఉబయ్ కుమారుడు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి సహచరుల కంటే ముందుకు వెళ్లి తన తండ్రి కోసం దారిలో నిలబడ్డాడు. అతను తన తండ్రిని చూసినప్పుడు, అతను తన తండ్రిని ఆపి, దేవుని ప్రమాణం! "నువ్వు నీ నోటితో నేను అత్యంత అవమానకరమైన వాడిని మరియు మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత గౌరవనీయులు అని ధృవీకరించే వరకు నేను నిన్ను వెళ్ళనివ్వను." అని పట్టుబట్టినాడు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అటుగా వెళుతూ, "అతన్ని వెళ్ళనివ్వండి. నా జీవిత ప్రమాణం!, అతను మన మధ్య ఉన్నంత వరకు మేము ఖచ్చితంగా అతని పట్ల దయతో వ్యవహరిస్తాము" అని అన్నారు.

**(అతబ్ఖాతుల్ కుబ్రా భాగం 2, పేజి 50 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

దీనికి సంబంధించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ క్రింది విధంగా వ్రాశారు: "అబ్దుల్లా బిన్ అబ్దుల్లా బిన్ ఉబయ్ తన తండ్రిపై చాలా మండిపడ్డాడు, ముస్లిం సైన్యం మదీనాకు తిరిగి వెళ్ళినప్పుడు, అబ్దుల్లాహ్ తన తండ్రి ముందు నిలబడి అతని మార్గాన్ని అడ్డుకున్నాడు, 'దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత గౌరవనీయులు మరియు మీరు అత్యంత అవమానకరం అని మీ స్వంత నాలుకతో మీరు ఒప్పుకునే వరకు నేను మిమ్మల్ని తిరిగి వెళ్ళుటకు అనుమతించను." అని అన్నాడు. "అబ్దుల్లా తన తండ్రిని ఎంతగా ఒత్తిడి చేసాడనగా, చివరికి అతను ఈ మాటలు చెప్పవలసి వచ్చింది, దానిపై అబ్దుల్లా అతనిని తిరిగి వెళ్ళుటకు విడిచిపెట్టాడు. తిరుగు ప్రయాణం ప్రారంభించినప్పుడు, ఆ రోజు మిగిలిన భాగం, మొత్తం రాత్రి మరియు మరుసటి రోజు మధ్యాహ్నం వరకు ముస్లిం సైన్యం నిరంతర కవాతులో గడిపింది. ఎట్టకేలకు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలు చాలా అలసిపోయారు, వారంతా గాఢ నిద్రలోకి జారుకున్నారు. అందువల్ల, ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు చూపు వలన ప్రజల దృష్టి అట్టి అసహ్యకరమైన సంఘటన నుండి మళ్లించబడింది మరియు చాలా సమయం వరకు వారి దృష్టి వేరొకదానిపైకి మళ్లించబడింది."అలా, తన దయ ద్వారా,సర్వోన్నత్తుడైన అల్లాహ్ ముస్లింలను కపటవాదుల అల్లర్ల నుండి రక్షించాడు. వాస్తవానికి, ముస్లింల మధ్య అంతర్యుద్ధం మరియు అంతర్గత విభజనను ప్రేరేపించడం మరియు సాధ్యమైతే, వారి దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని తగ్గించడం కోసం మదీనాకు చెందిన కపటవాదులు ప్రయత్నం చేసేవారు. ఏదేమైనప్పటికీ, ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకర్షణీయమైన వ్యక్తిత్వం మరియు బోధనలు ముస్లింల మధ్య ఐక్యపూరిత బంధాన్ని పెంచాయి కాని, ఆ బంధాన్ని ఏ కుట్ర విచ్ఛిన్నం చేయలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వం పట్ల ముస్లింల హృదయాలలో గౌరవం మరియు మర్యాద, విధేయత మరియు విశ్వసనీయత మరియు ప్రేమ మరియు ఆప్యాయత వంటి భావాలు పాతుకుపోయాయి, ఈ భావోద్వేగాలను కదిలించడం మానవ శక్తికి లేదు. అందుకని, ఈ ఒక్క సంఘటన గురించి ఆలోచించండి. అబ్దుల్లా బిన్ ఉబయ్, కపటుల అధిపతి, ఇద్దరు సాధారణ ముస్లింల మధ్య తాత్కాలిక సంఘర్షణను ఉపయోగించుకుని, ముస్లింల మధ్య విభేదాలు మరియు వైషమ్యాలకు బీజం వేసి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమ మరియు ప్రభావాన్ని దెబ్బతీయాలను చూశాడు. కాని, అతను పూర్తిగా విఫలమయ్యాడు. పైగా అల్లాహ్ తాలా అతని స్వంత కొడుకు చేతితో అవమానాల పానియంను త్రాగించాడు. ఇట్టి అవమానాన్ని అతను తన చివరి శ్వాస వరకు కూడ మరచిపోకుండా ఉండవచ్చును."

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 561-562)**

మరొక కథనములో ఇలా గలదు. ఆ ఘటన తరువాత అబ్దుల్లా బిన్ ఉబయ్ ఇలాంటి మరే విషయం మాట్లాడినప్పుడల్లా, అతని ప్రజలు అతనిని మందలించి, మానుకోమని చెబుతుండేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయం తెలుసుకున్నప్పుడు, హుజూర్ (స) హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు: "ఉమర్, ఇప్పుడు చెప్పుము? మీరు నాకు సలహా ఇచ్చినట్లుగా, అతన్ని చంపమని ఆ రోజు నేను ఆజ్ఞాపించి ఉంటే, ప్రజలు నా గురించి చెడుగా ఆలోచించడం ప్రారంభించి, కోపాన్ని ప్రదర్శించేవారు. కాని ఇప్పుడు, అతనిని చంపమని నేను అలాంటి వ్యక్తులలో ఎవరినైనా అడిగితే, నిజం స్పష్టంగా కనిపించినందున వారు ఖచ్చితంగా అతనిని హత్య చేస్తారు. " హజ్రత్ ఉమర్ రజి ఇలా వర్ణించారు, "దేవుని ప్రమాణం!, నిశ్చయముగా నా అభిప్రాయం కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయమే చాలా గొప్పదని నేను గ్రహించాను." **(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 672, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

బను ముస్తలిక్ యుద్ధం మరియు అబ్దుల్లా బిన్ ఉబయ్‌తో జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "మక్కా అవిశ్వాసులు ముసల్మానులకు నష్టాన్ని కల్గించాలని చూడడం వలన, స్నేహపూర్వక తెగలు శత్రుత్వం వహించడం వల్ల, ముస్లింలలోని కపటవాదులు కూడా ఈ సందర్భంగా ముస్లిం వైపు యుద్ధంలో పాల్గొనడానికి సాహసించారు. బహుశా ఈ విధముగా వారికి కూడ ముసల్మానులకు నష్టాన్ని కల్గించు అవకాశం లభిస్తుందని భావించారు. కాని బను ముస్తాలిక్‌తో యుద్ధం జరిగింది. కాని కొన్ని గంటల్లో ఎ ఆ యుద్ధం ముగిసింది. కాబట్టి కపటులకు యుద్ధ సమయంలో ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడే అవకాశం లభించలేదు. అయితే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బను ముస్తలిక్ నగరంలో కొన్ని రోజులు ఉండాలని నిర్ణయించుకున్నారు. అయితే హుజూర్ (స) బస చేసిన సమయంలో, మక్కాకు చెందిన ఒక ముస్లిం మరియు మదీనాకు చెందిన మరొక ముస్లిం మధ్య బావి నుండి నీరు తీసుకవచ్చే క్రమంలో గొడవ జరిగింది. అనుకోకుండా మక్కాకు చెందిన ఈ స్వతంత్ర వ్యక్తి మదీనాకు చెందిన వ్యక్తిని కొట్టాడు. అప్పుడు అతను మదీనాకు చెందిన అన్సార్‌లను

సహాయం కోసం రమ్మని గట్టిగా అరిచాడు. మక్కాకు చెందిన వ్యక్తి ముహాజిర్లను పిలిచాడు. ఒక్కసారిగా కలకలం రేగింది. ఏం జరిగిందని ఎవరూ ఆరా తీయలేదు." కేవలం ఉద్వేగాలు పెరిగాయి మరియు గొడవ ప్రారంభమైంది. ఈ విధంగా అల్లరులు వ్యాపిస్తుంటాయి. "ఇరువైపులకు చెందిన యువకులు కత్తులు దూశారు. దీనిని దేవుడు కల్పించిన గొప్ప అవకాశమని'అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ భావించాడు." అల్లాహ్ తాలాయే ఇలాంటి అవకాశాన్ని కల్పించాడని అతడు భావించుకున్నాడు. "కావున అగ్నికి ఆజ్యం పోయాలని నిర్ణయించుకున్నాడు. మదీనాలోని ముస్లింలను ఉద్దేశించి అతడు ఇలా అన్నాడు: 'మీరు ముహాజిరిన్‌ల పట్ల చూపించే మమకారంలో చాలా దూరం వెళ్లారు. వారిపట్ల మీరు మంచిగా వ్యవహరించడం వారి తలరాతను మార్చింది, ఇప్పుడు వారు మీపై అన్ని విధాలుగా ఆధిపత్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు."

ఈ ప్రసంగం అబ్దుల్లా కోరుకున్న ప్రభావాన్ని తప్పక కలిగించవచ్చును. తగాదా తీవ్రమై ఉండవచ్చు. కానీ అలా జరుగలేదు. అబ్దుల్లా తన కొంటె ప్రసంగం యొక్క ప్రభావాన్ని అంచనా వేయడంలో పొరపాటు పడ్డాడు. అయితే, అన్సార్‌లు ప్రాభావితులు అవుతున్నారని నమ్మి, అతడు ఈ స్థాయి వరకు వెళ్ళాడు: అనగా ""మనం మదీనాకు తిరిగి వెళ్ళిన తరువాత, అక్కడ ఉన్నటు వంటి పౌరులలో అత్యంత గౌరవనీయుడు అత్యంత తృణీకరించబడిన వ్యక్తిని అక్కడి నుండి వెల్లగొడుతాడు అని పలికాడు. అత్యంత గౌరవనీయమైన వ్యక్తిగా అతడు అతను తనను తాను భావించుకున్నాడు. అత్యంత తృణీకరించబడిన వ్యక్తిగా అతడు (నవూజు బిల్లాహ్) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను భావించుకున్నాడు.

అతని నోటి నుండి ఈ మాటలు వెలువడగానే విశ్వాసులు అతని ఉద్దేశాన్ని అర్థం చేసుకున్నారు. అందువలన వారు తాము విన్నది అమాయక ప్రసంగం కాదని, తమను తప్పుదారి పట్టించేందుకు వచ్చిన సాతాను వాక్కు అని అర్థం చేసుకున్నారు. కావున ఒక యువకుడు లేచి నిలబడి తన పిన్నాన్న ద్వారా ఈ విషయాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరవేశారు. హుజూర్ (స) అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సలూల్ మరియు అతని స్నేహితులను పిలిచి ఏమి జరిగింది? అని వారిని అడిగారు. అందుకు అబ్దుల్లా మరియు అతని స్నేహితులు ఈ సంఘటనలో తమకు ఆపాదించబడినట్లుగా తాము ఎటువంటి మాటలు మాట్లాడలేదని ఖండించారు. " పూర్తిగా వ్యతిరేకించారు. " హుజూర్ (స) వారిని ఏమీ అనలేదు. కానీ నిజం వ్యాప్తి చెందడం ప్రారంభించింది. కాలక్రమంలో అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ సొంత కొడుకు అబ్దుల్లా కూడా దాని గురించి విన్నాడు. అబ్దుల్లా వెంటనే దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంను చూసి, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, నా తండ్రి మిమ్మల్ని అవమానించాడు. మరణమే అతనికి శిక్ష. మీరు అలా నిర్ణయించుకుంటే, నా తండ్రిని చంపమని నన్ను ఆజ్ఞాపించడమే నాకు ఇష్టం. మీరు మరొకరికి ఆజ్ఞాపిస్తే, మరియు నా తండ్రి అతని చేతిలో చనిపోతే, ఆ వ్యక్తిని చంపడం ద్వారా నా తండ్రికి ప్రతీకారం తీర్చుకోవడానికి నేను దారితీయవచ్చు. బహుశా నేను ఈ విధంగా దేవుని అసంతృప్తిని కలిగి ఉంటాను." ఇది ఆ ప్రాంత ప్రజలను కూడా కొంతవరకు ప్రభావితం చేసింది, కాబట్టి అతను తన తండ్రిని చంపమని ఆజ్ఞాపిస్తే మంచిది అని చెప్పాడు." కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. 'నాకు అలాంటి ఉద్దేశం ఏ మాత్రం లేదు. నేను మీ తండ్రిని కనికరంతో మరియు మర్యాదతో చూస్తాను.' అబ్దుల్లా తన తండ్రి యొక్క అవిధేయత మరియు అసభ్యతను, హుజూర్ (స) గారి కరుణ మరియు దయతో పోల్చినప్పుడు, అతని విశ్వాసం మరింత పెరిగింది. అదే విధంగా తండ్రి పట్ల కోపం కూడా అంతకంతకూ పెరిగింది.

సైన్యం మదీనా సమీపంలోకి చేరుకున్నప్పుడు, అతను తన తండ్రిని దారిలో ఆపి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తాను ఉపయోగించిన పదాలను ఉపసంహరించుకునే వరకు మదీనాకు వెళ్లే మార్గంలో ఎక్కువ దూరం వెళ్లనివ్వనని చెప్పాడు. ఏ నోటితో నీవు దైవ ప్రవక్త (స) తృణీకరించబడినవారు మరియు నీవు గౌరవించబడినవాడవు అని పలికావో అదే నోటితో దైవ ప్రవక్త (స) గారే గౌరవనీయులు, నేనే తృణీకరించబడిన వాడను " అని చెప్పాలని పట్టు బట్టినారు. మీరు ఇలా చెప్పేంత వరకు నేను మిమ్మల్ని ముందుకు వెళ్లనివ్వను.' అని అన్నారు.. అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సలూల్ ఆశ్చర్యపోయి, 'నా కుమారుడా, నేను అంగీకరిస్తున్నాను, ముహమ్మద్ గౌరవించబడ్డాడని మరియు నేను తృణీకరించబడ్డాను.'.అప్పుడు ఆ యువకుడైన అబ్దుల్లాహ్ తన తండ్రిని వదిలివేశారు. " **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజీలు. 265-267)**

ఈ ప్రయాణంలో, ఒకచోట బస చేసినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒంటె తప్పిపోయిన సంఘటన జరిగింది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి: బను ముస్తలిక్ నుండి తిరిగి వస్తుండగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫువైఖ్ అల్-నకీ లేదా బఖా అనే నీటి చెలిమ వద్ద ఆగారు. **(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజీ 671, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)** బాకా నఖీ ఎగువ భాగంలో ఉంది మరియు నకీ మదీనాకు దక్షిణంగా 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. **(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజీ 191-192, దారుస్సలామ్ రియాజ్)** ఏది ఏమైనప్పటికీ, ముస్లింలు తమ జంతువులను ఈ ప్రదేశంలో మేపడానికి వదిలివేశారు మరియు ఆ సమయంలో, బలమైన ఇసుక తుఫాను తలెత్తింది. ఈ తుఫాను కారణంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె కస్వా తప్పిపోయింది. ముస్లింలు నలు దిశలో దాని కోసం వెతకడం ప్రారంభించారు. జైద్ బిన్ నుసైత్ కూడ ఒక అన్సారీ గ్రూపులో సభ్యుడిగా ఉన్నాడు. పైగా కపట విశ్వాసి. ఈ సమూహంలో హజ్రత్ అబ్బాద్ బిన్ బిష్ర్ బిన్ వక్షా, సలమా బిన్ సలామా రజి మరియు ఉసేద్ బిన్ అల్-హుజైర్ రజిలు కూడా ఉన్నారు. జైద్ బిన్ నుసైత్ బను ఖైనుకా యొక్క యూదు తెగకు చెందినవాడు మరియు ముస్లిం యూద పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు, కానీ హృదయపూర్వకంగా యూదుగానే ఉన్నాడు. ఈ కపటుడు (అంటే, జైద్ బిన్ నుసైత్) "ప్రజలు ఎందుకు తిరుగుతున్నారు?" అని అడిగాడు. అందుకు వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తప్పిపోయిన్న ఒంటె కోసం వెతుకుతున్నామని వారు తెలిపారు. అప్పుడు నుసైత్ "అది ఫలాన ప్రదేశంలో ఉందని అల్లాహ్ వారికి ఎందుకు తెలియజేయలేదు?" అని అన్నాడు. ఈ మాటలు సహచరులకు వింతగా అనిపించాయి. వారు ఇలా అన్నారు: "ఓ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క శత్రువు! సర్వశక్తిమంతుడైన ప్రభువు నిన్ను నాశనం చేయును గాక. నువ్వు కపట విశ్వాసివి." అతను అలా మాట్లాడినప్పుడు అతడు కపటత్వంతో నిండి ఉన్నాడని విశ్వాసులు గ్రహించారు. అందుకే వాళ్ళు, "నువ్వు కపటవాదివి" అని అతనితో అన్నారు. అప్పుడు హజ్రత్ ఉసైద్ బిన్ అల్-హుజైర్ రజి అతని వైపు తిరిగి, "నేను దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ప్రతిచర్యకు భయపడకుంటే, నేను ఈ బల్లెమును నీపై నేరుగా దించి ఉండేవాడిని. ఓ దేవుని శత్రువా, నీ హృదయంలో ఈ కపటత్వం ఉంటే, నువ్వు మాతో ఎందుకు బయటకు వచ్చావు? అని అడిగారు. అతను, "నేను ప్రాపంచిక అవసరాలను పొందటానికి బయటికి వచ్చాను" అని జవాబిచ్చాడు. అతని ఉద్దేశం బట్టబయలైంది. మరల వ్యంగ్యంగా,వారు ఇలా అన్నాడు, "దేవుని ప్రమాణం! దైవ ప్రవక్త (స) మాకు చాలా గొప్ప విషయాలను తెలియజేస్తున్నారు. మాకు స్వర్గపు విషయాలను తెలియజేస్తారు, కాబట్టి ఒంటె గురించి మాకు తెలియజేయడం వారికి ఎందుకు సాధ్యం కాదు? " సర్వశక్తిమంతుడైన అల్లాహ్ గొప్ప ప్రవచనాలను ప్రసాదిస్తాడని, తనకు కనిపించని విషయాల గురించి జ్ఞానాన్ని ప్రసాదిస్తాడని దైవ ప్రవక్త చెబుతున్నారు కదా! మరి ఈ ఒంటె గురించి ఎందుకు వార్తలు అల్లాహ్ చెప్పడం లేదని ఆయన అన్నారు. ఇలాంటి కపట మాటలు మాట్లాడడం ప్రారంభించాడు. అక్కడ ఉన్నవారు అతని వైపు పరుగెత్తుకుంటూ వచ్చి, 'దేవుని ప్రమాణం! నీ హృదయంలో ఇలాంటి ఆలోచనలు ఉన్నాయని మాకు తెలిస్తే, మేము నీతో ఒక్క క్షణం కూడా గడిపేవారము కాదు. ఇకమనము కలిసి ఉండలేము అని అన్నారు. సహచరులు తనపై దాడి చేస్తారనే భయంతో అతను అక్కడి నుండి పారిపోయాడు. అతను అక్కడ వదిలివేసిన అతని వస్తువులను అనుచరులు వారి ప్రాంతం నుండి దూరంగా విసిరారు. ఏది ఏమైనప్పటికీ, అతడు అనుచరులకు కనిపించకుండా పారిపోయి దైవ ప్రవక్త (స) వద్ద ఆశ్రయం పొందడం కోసం కూర్చున్నాడు.

ఆ సమయానికి, ఆ కపటుడు పలికిన విషయాలను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించింది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కపటుడు వింటూ ఉండగా ఇలా అన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఒంటె తప్పిపోయిన దురదృష్టానికి కపటులలో ఒకరు సంతోషిస్తున్నారు. అంతేగాకా అతడు అది ఫలాన చోట ఉన్నదని అల్లాహ్ ఎందుకు తెలియజేయడం లేదు?. నిజానికి నా జీవిత ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంత కంటే చాలా గొప్ప విషయాల గురించి మాకు తెలియజేశారు' అని పలికాడు. ఆ కపటుడు అక్కడ కూర్చొని ఉండగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇదంతా చెప్పారు. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఒంటె ఎక్కడ ఉందో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు తెలియజేశాడు. అది ఫలాన మరియు ఫలాన లోయలో ఉంది, దాని పగ్గాలు చెట్టులో చిక్కుకున్నాయి. ఆ దిశలో వెళ్ళండి. " ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం చెప్పినట్లుగానే సహచరులు ఆ దిశగా వెళ్లారు. కపటుడు అది చూసి మూగబోయాడు.

అతను త్వరగా తనతో గతంలో ఉన్న సహచరుల వద్దకు వెళ్ళాడు. అతను వారి వద్దకు వెళ్లినప్పుడు, సహచరులు, "మా దగ్గరికి రావద్దు" అన్నారు. అతను "నేను మీతో ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను" అన్నాడు. అతను వారి దగ్గరికి వెళ్లి, "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పేరిట నేను మిమ్మల్ని అడుగుతున్నాను, మీలో ఎవరైనా దైవ ప్రవక్త వద్దకు వెళ్లి నేను చెప్పిన విషయాన్ని ఆయనకు తెలియజేశారా?" అని అడిగాడు. వారు, "లేదు, దేవుని ప్రమాణం!. మేము మా సమావేశాన్ని వదిలి పెట్టలేదు అని అన్నారు. అప్పుడు అతడు "నేను పలికినదాని గురించి ప్రజలు చర్చించుకోవడం నేను చూశాను, మరియు దైవ ప్రవక్త (స) ఈ విషయాన్ని వారికి తెలియజేశారు." అన్నాడు. అప్పుడు ఆ వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన ప్రాంతంలోనే ఒంటె దొరికిందనీ చెప్పాడు. యూద పండితుడైన జైద్ బిన్ లుసైత్ ఇలా అన్నాడు, "పవిత్ర ప్రవక్త గురించి నాకు సందేహాలు ఉన్నాయి, కానీ ఇప్పుడు వారు (స) నిజంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిజమైన ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. ఈ రోజు నేను ఇస్లాం స్వీకరించినట్లే." ఈ ఘటన తర్వాత తాను ఇస్లాంను మనస్పూర్తిగా స్వీకరించానని చెప్పాడు.

అందుకు సహచరులు ఇలా అన్నారు. "దైవ ప్రవక్త (స) వద్దకు వెళ్లండి, తద్వారా వారు (స) మీ కోసం క్షమాపణ కోరవచ్చు." అందువలన, అతడు దైవ ప్రవక్త (స) వద్దకు వెళ్లి క్షమాపణ కోరాడు మరియు తన పాపాన్ని ఒప్పుకున్నాడు.

**(సుబుల్ అల్-హుదా వా అర్-రషద్, వాల్యూం. 4, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరూట్, పేజీలు. 351-352) ( సిరత్ ఎన్‌సైక్లోపీడియా, వాల్యూం. 7, దారుస్సలాం, రియాద్, పేజీ. 194)(కితాబ్ అల్-మఘాజీ, వాల్యూం 1, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజీలు 358-359)**

జైద్ (అంటే, కపటుడు) పశ్చాత్తాపపడ్డాడని కొందరు నమ్ముతున్నారని, మరికొందరు అతను పశ్చాత్తాపడలేదని ఇబ్న్ ఇషాక్ వివరించాడు.

**(అల్-ఇసాబా ఫి తమీజ్ అల్-సహాబా, వాల్యూం. 2, దారుల్ కుతుబుల్ - ఇల్మియా, బీరుట్, పేజి. 512)**

ఏది ఏమైనప్పటికీ, దీనికి సంబంధించి మరికొన్ని సంఘటనలు ఉన్నాయి, అవి భవిష్యత్తులో ప్రస్తావించబడతాయి.

ఈ సమయంలో, నేను బంగ్లాదేశ్‌లో ఏర్పడిన పరిస్థితుల కోసం దుఆలు చేయాలని అభ్యర్థించాలనుకుంటున్నాను. అక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగింది మరియు ప్రభుత్వం పడగొట్టబడింది. అయినప్పటికీ, అల్లరులు కొనసాగుతున్నాయి. నిన్న కొన్ని మెరుగులు దిద్దినట్లు చెబుతున్నారు. దీని కారణంగా, జమాత్‌కు వ్యతిరేకంగా ఉన్న వర్గాలు ప్రయోజనం పొంది అహ్మదీయులకు నష్టం కలిగిస్తున్నాయి. మన మసీదులు కొన్ని ధ్వంసం చేయబడ్డాయి మరియు తగులబెట్టబడ్డాయి. జామియా అహ్మదీయా మరియు ఇతర జమాత్ భవనాలపై దాడి చేసినందున అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి మరియు వస్తువులను తగలబెట్టారు. కొంతమంది అహ్మదీలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని కొట్టారు, గాయపరిచారు. చాలా అహ్మదీ ఇళ్లు దెబ్బతిన్నాయి మరియు దగ్ధమయ్యాయి. కొన్ని ఇళ్లకు సంబంధించి నేలకూలినట్లు సమాచారం. కొందరి ఆస్తులు తగులబెట్టారు. చట్ట రహిత పాలన కొనసాగుతుంది. అహ్మదీయులు ఇప్పుడు ఆ ప్రాంతంలో రెండుసార్లు నష్టపోయారు: ఒకసారి వారి జల్సా సమయంలో మరియు ఇప్పుడు ఈ సంఘటనలో. అయినా వారి విశ్వాసం ఏ మాత్రం వమ్ము కాలేదు. అల్లాహ్ దయ వల్ల వారు తమ విశ్వాసంలో దృఢంగా ఉన్నారు. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు తాము దీనిని భరిస్తామని వారు చెప్పారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దయ మరియు ఆశీర్వాదాలను ప్రసాదించుగాక, అహ్మదీయులను అతని రక్షణలో ఉంచి, ప్రత్యర్థులను శిక్షించుగాకా!.

అదేవిధంగా, పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కోసం ప్రార్థించండి, ఎందుకంటే అక్కడ కూడా క్లిష్ట పరిస్థితులు ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి చెడు నుండి వారిని రక్షించుగాకా!. ఈ రోజుల్లో, మతపెద్దలు మరియు వారి స్వంత ప్రయోజనాలను కోరుకునే వారు అహ్మదీలకు వ్యతిరేకంగా మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు దైవ ప్రవక్త (స) పేరిట వారు క్రూరత్వానికి పాల్పడుతున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని త్వరితగతిన శిక్షించే మార్గాలను ఏర్పాటు చేయుగాకా!.

పాలస్తీనాలోని ముస్లింల కోసం కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై అన్యాయాలకు పాల్పడుతున్న వారిని పట్టుకుని, ఈ క్రూరత్వాలకు ముగింపు పలుకుటకు దుఆలు చేయండి. ముస్లిం ప్రపంచం కోసం సాధారణంగా ప్రార్థించండి. ఒకరిపై మరొకరు చేస్తున్న క్రూరత్వాలు అంతం కావాలి. వారు నిజంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సంబంధాన్ని ఏర్పరచుకునేవారుగా మారాలి. మరియు వారు యుగపు ఇమామ్‌ను అంగీకరించువారు కావాలి. ఎందుకంటే ఇది వారి మనుగడకు మరియు మోక్షానికి ఏకైక మార్గం. అయితే, ఈ వ్యక్తులు దీనిని అర్థం చేసుకోవడంలో విఫలమవుతున్నారు.

ఇప్పుడు నేను రెండు అంత్యక్రియల ప్రార్థనలను చదివిస్తాను. ఈ క్రమంలోనే మృతులను గూర్చి నేను ప్రస్తావిస్తాను. మొదటి ప్రస్తావన గుజరాత్ జిల్లా లాలా మూసాకు చెందిన చౌదరి అబ్దుర్ రహ్మాన్ సాహిబ్ కుమారుడు జకౌర్ రహ్మాన్ సాహిబ్ షాహీద్. అతను ఇటీవలే జల్సా రోజులలో అమరుడయ్యాడు. జూలై 27న, ఉదయం 9:30 గంటల సమయంలో, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అతని క్లినిక్‌లోకి ప్రవేశించి కాల్పులు జరిపారు, ఫలితంగా అతను వీరమరణం పొందారు. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.** అతనికి 53 సంవత్సరాలు. వివరాల ప్రకారం, డాక్టర్ జకౌర్ రహ్మాన్ సాహిబ్ షాహీద్ తన దినచర్య ప్రకారం తన క్లినిక్‌ని తెరిచాడు మరియు అతను అక్కడ కూర్చున్నప్పుడు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మరియు ముసుగులు ధరించిన వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై ఉదయం 9:30 గంటలకు వచ్చారు. వారిలో ఒకరు క్లినిక్‌లోకి ప్రవేశించగా, మరొకరు క్లినిక్ బయట నిలబడి ఉన్నాడు. క్లినిక్‌లోకి ప్రవేశించిన వ్యక్తి గౌరవనీయమైన డాక్టర్ సాహిబ్‌పై కాల్పులు జరిపాడు, దాని ఫలితంగా అతను మూడు బుల్లెట్‌లకు గురయ్యాడు. వాటిలో ఒకటి అతని గుండె దగ్గర ఛాతీలో, మరొకటి అతని కడుపులో, మరియు ఒకటి అతని చేతిలోకి దూసుకపోయాయి. ఘటన అనంతరం దుండగులిద్దరూ పారిపోయారు. కాల్పుల శబ్దం విన్నందున గౌరవనీయమైన డాక్టర్ సాహిబ్ షాహీద్ గారి పొరుగువారు క్లినిక్‌కి వెళ్లి చూడగా, డాక్టర్ గారు గాయపడిన స్థితిలో ఉన్నారు. డాక్టర్ సాహిబ్ షాహీద్ తన పొరుగువారికి ఏదో చెప్పడానికి ప్రయత్నించారు. అయితే, వారు రక్తాన్ని వాంతి చేసుకుని మరణించారు. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.** అతను వీరమరణం పొందిన సమయంలో అతని భార్య యుకేలోని జల్సా సాలానలో పాల్గొన్నారు. కావున వారు పాకిస్తాన్‌లో ఒంటరిగా ఉన్నారు. అహ్మదీయత్ డాక్టర్ జకౌర్ రెహ్మాన్ సాహిబ్ షాహీద్ కుటుంబంలో 313 మంది సహచరులలో ఒకరైన చక్ సికందర్ నుండి బైఅత్ చేసిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహచరుడు హజ్రత్ హాఫీజ్ అహ్మద్ దినా రజి ద్వారా స్థాపించబడింది. అమరవీరుడి ముత్తాత, హజ్రత్ హాఫీజ్ అహ్మద్ దిన్ సాహిబ్ రజి గారి మేనల్లుడు నాయక్ ఆలం సాహిబ్, 1901 జూన్ 10న బైఅత్ చేసాడు, ఆ తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీలంకు ప్రయాణించిన సమయంలో హుజూర్ (అ) గారి చేతిలో బైఅత్ చేయు భాగ్యాన్ని కూడ పొందారు. వారి కుటుంబంలో మరొకరు కూడ వీరమరణం పొందారు. వారి పేరు ఖలీల్ అహ్మద్ సోలంగి సాహిబ్ గారు, లాహోర్‌లో వీరమరణం పొందిన మరియు దివంగత డాక్టర్ జకౌర్ రెహమాన్ సాహిబ్ యొక్క బంధువు. అమరవీరుడికి జమాత్‌కు వివిధ హోదాల్లో సేవ చేసే అవకాశం లభించింది. లాలా మూసా, జిల్లా గుజరాత్‌కు ఆర్థిక కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేశారు. వారు వీరమరణం పొందే సమయం వరకు కూడ వారు స్థానిక అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. వారు క్రమం తప్పకుండా చందాలు చెల్లించేవారు. పేదలకు సహాయం చేసేవాడు. వారి బాల్యంలో పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పుడు వారు ప్రచారం నిమిత్తం తన స్నేహితులను ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడానికి తీసుకు వచ్చేవారు.

గుజరాత్ జిల్లా అమీర్ డాక్టర్ జకౌర్ రహ్మాన్ సాహిబ్ షాహీద్ గురించి వ్రాస్తూ ఇలా అన్నారు: " అమరవీరుడు చాలా మంచి లక్షణాలను కలిగి ఉన్నాడు, అందులో ఆర్థిక త్యాగాలు చేయడం ప్రముఖమైనది. జమాత్ అధికారులకు మరియు అన్నింటికంటే ఎక్కువగా, ఖిలాఫత్-ఎ-అహ్మదీయా పట్ల అతని విధేయత కూడా చాలా స్పష్టంగా కనిపించింది. అందరినీ ఆనందంగా, చిరునవ్వుతో కలుసుకునేవాడు. అతను మానవాళికి సేవ చేయాలనే మక్కువతో నిండిపోయాడు. డాక్టర్ సాహిబ్ షాహీద్ తరచుగా పేదలకు ఉచితంగా చికిత్స చేసేవారు. అతను తన ప్రాంతంలోని అహ్మదీయేతరులతో మంచి స్థితిలో ఉన్నాడు, అతని వీరమరణం తర్వాత అహ్మదీయేతరులు స్వయంగా ఈ విషయాలను ప్రస్తావించారు మరియు కొందరు అహ్మదీయేతరులు అతని అంత్యక్రియలకు కూడా హాజరయ్యారు.

అమీర్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "2024లో ఈద్-ఉల్-అధాకు ముందు, కొంతమంది ప్రభుత్వ అధికారులు తన వద్దకు వచ్చి తన ప్రాణాలకు ముప్పు ఉ ందని, ఈద్ వరకు అతను తన క్లినిక్‌లో కూర్చోకూడదని తెల్పినట్లుగా డాక్టర్ సాహిబ్ నాతో పేర్కొన్నాడు." అయినప్పటికీ, అతను ధైర్యంగా ఉన్నాడు మరియు తన క్లినిక్‌లో కూర్చోవడం కొనసాగించాడు. మృతుడికి భార్య నగీనా రఫీక్ సాహిబా, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతని ఇద్దరు కుమార్తెలకు వివాహాలు

కాగా ఒక కుమార్తె జర్మనీలో చదువుతోంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అమరవీరుడి స్థాయిని పెంచునుగాకా!. అతని కుటుంబానికి సహనాన్ని ప్రసాదించు గాకా!. మరియు అతని సద్గుణాల వారసత్వాన్ని అతని పిల్లలు కొనసాగించేలా చేయుగాకా!.

రెండవ ప్రస్తావన మలిక్ బషీర్ అహ్మద్ సాహిబ్ గారి భార్య సయీదా బషీర్ సాహిబా గారిది. ఆమె కూడా 83 ఏళ్ల వయసులో ఇటీవల మరణించింది. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** మృతురాలు వసియత్ చేశారు. ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె ఘనాలోని మిషనరీ అయిన మలిక్ గులాం అహ్మద్ సాహిబ్ గారి తల్లి, వారు క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నందున తన తల్లి అంత్యక్రియలకు మరియు ఖననానికి హాజరు కాలేక పోయారు.

ఆమె కుమారుడు, గులాం అహ్మద్ సాహిబ్ – ఒక మిషనరీ – అహ్మదీయత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు మరియు తమ తాత గారైన హజ్రత్ మలిక్ అల్లాహ్ బక్ష్ సాహిబ్ రజి ద్వారా వారి కుటుంబంలోకి ప్రవేశించినది. అతను భక్తుడు మరియు నీతిమంతుడు, సూర్య మరియు చంద్ర గ్రహణాలను చూసిన తరువాత, బైఅత్ చేయడానికి లోధ్రాన్ నుండి ఖాదియన్ వరకు కాలినడకన ప్రయాణించారు. అతని తల్లి కూడా హజ్రత్ అమ్మా జాన్, హజ్రత్ నుస్రత్ జహాన్ బేగం సాహిబా రజి ప్రేమను పొందే భాగ్యంను కలిగింది. గులాం అహ్మద్ సాహిబ్ ఇలా తెలిపారు. రబ్వాలో హజ్రత్ అమ్మ జాన్ రజి నుండి తనకు లభించిన ప్రేమ గురించి మా తల్లి మాకు చెబుతుండేది. మా తల్లి గారు ఇలా తెలిపారు. "నేను వారి రజితో ఉండిపోయాను. నాకు రొట్టె తినడం ఇష్టం ఉండేది కాదు. అందువలన హజ్రత్ అమ్మా జాన్ రజియల్లాహు అన్‌హు గారు నాకు డబ్బులు ఇచ్చి దూకానంకు వెళ్ళి డబల్ రొట్టె తెచ్చుకోని పాలలో ముంచుకోని తినమని అనేవారు. ఒకసారి, నేను చిన్నతనంలో ఏడుస్తున్నప్పుడు, హజ్రత్ అమ్మా జాన్ నన్ను ప్రేమగా తన ఒడిలో కూర్చోబెట్టి, నన్ను ఓదార్చారు మరియు తన చేతులతో నాకు తినిపించారు" అని ఆమె గుర్తుచేసుకుంది. మరల ఇలా తెలిపారు. తన తల్లిని అనాథ బిడ్డలా పెంచారు. అయితే హజ్రత్ అమ్మ జాన్ రజియల్లాహ్ తాలా అన్‌హా మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి మరియు జమాఅత్‌కు చెందిన ఇతర పెద్దల స్వచ్ఛత ఆమెపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని పేర్కొన్నారు. ఆమె తన జీవితాంతం తహజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువేవారు. రోజువారి నమాజ్‌లను కూడ క్రమం తప్పకుండా చదువేవారు. ఆమె తన ప్రార్థనలను నిర్వహించడమే కాకుండా, తన పిల్లలను కూడా అలా చేయమని ప్రోత్సహించింది. ఆమె కంటి చూపు బలహీనంగా ఉన్నప్పటికీ, ఆమె రంజాన్ సందర్భంగా రెండు లేదా మూడు సార్లు పవిత్ర ఖురాన్ పఠనాన్ని పూర్తి చేస్తుండేది. ఆమెకు ఖిలాఫత్ పట్ల గాఢమైన ప్రేమ, విధేయత మరియు చిత్తశుద్ధి ఉంది. ఆమె ఖలీఫా ప్రసంగాలు మరియు ఉపన్యాసాలను చాలా శ్రద్ధగా మరియు పూర్తిగా నిశ్శబ్దంగా వింటుంది.

ఆమెలో చెప్పుకోదగ్గ మరొక లక్షణాలలో ఒకటి, ఆమె కొడుకు చెప్పినట్లుగా, ఆమె బిగ్గరగా ఇతరులతో మాట్లాడటం ఇష్టపడేది కాదు. పిల్లలు ఎప్పుడైనా బిగ్గరగా మాట్లాడితే, ఆమె వారికి బుద్ధి చెప్పేది. తన భర్తకు నిజమైన మరియు నమ్మకమైన తోడుగా వ్యవహరించడాన్ని ఎల్లప్పుడూ నేను గమనించాను. ఆమె తన పిల్లలకు సాధారణ ప్రార్థనల యొక్క ప్రాముఖ్యతను కలిగించిందని, వారికి యస్సర్నల్ ఖురాన్ నేర్పించి, ఆపై వారికి బోధించిందని వారు పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్. ఆమె వారి హృదయాలలో ఖిలాఫత్ మరియు జమాత్ వ్యవస్థ పట్ల ప్రేమను లోతుగా పొందుపరిచింది. సియాల్‌కోట్‌లోని మసీదును సందర్శించాలనే తన కోరికను ఆమె తరచుగా వ్యక్తం చేసింది, తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రార్థనలు చేసిన శుభకరమైన ప్రదేశాలలోతాను కూడా ప్రార్థనలు చేయవచ్చునని భావించారు. గులాం అహ్మద్ సాహిబ్, యాదృచ్ఛికంగా, అతను సియాల్‌కోట్‌కు పోస్ట్ చేయబడ్డాడని, అందువల్ల అతను తన తల్లిదండ్రులను సియాల్‌కోట్‌కు తీసుకెళ్లాడని పేర్కొన్నాడు. అతని తల్లి మసీదులోని ప్రతి భాగంలో చాలా భావోద్వేగంతో ప్రార్థనలు మరియు నవాఫిల్ చదివినట్లు మరియు తన హృదయపూర్వక కోరికను నెరవేర్చినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాకు తన కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. ఆమె చాలా భక్తి శ్రద్ధలతో నమాజ్‌లు చేసేది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క చిత్తంతో సంతృప్తి చెందేది. ప్రాపంచిక కోరికలు మరియు ఆకాంక్షల నుండి పూర్తిగా దూరముండేవారు. ఆమె ప్రతి విషయంలోనూ నిజాయితీగల మరియు ఆదర్శప్రాయమైన మహిళగా ఉండేవారు. అల్లాహ్ ఆమెను మన్నించుగాకా! మరియు కరుణించుగాకా!. ఆమె పుణ్యాలు ఆమె పిల్లలలో మరియు భవిష్యత్ తరాలలో కొనసాగాలే చూడును గాకా!. ఆమీన్.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30ఆగష్టు 2024, పేజి 2-6)**

(12వ పేజి తరువాత )

కాని నేడు కొనసాగుతున్న హింసను చూసినచో నాటి దుర్మార్గులు కూడ సిగ్గుతో తల దించుకుంటారు. ప్రపంచం పూర్తి వినాశనపు అంచున నిలబడి ఉన్నది. నలువైపుల నుండి యుద్ధ మేఘాలు కమ్ముకొని వస్తున్నాయి. ప్రపంచపు ప్రముఖ తత్వవేత్తలు, విద్యావంతులు కూడ ప్రపంచ మార్పును చూసి ఆందోళన చెందుతున్నట్లుగా మనకు కనిపిస్తుంది.

ఇలాంటి పరిస్థితులలో ఈ ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడు చివరి మాధ్యమం అహ్మదియ్యత్‌యే. కావున ధార్మిక ప్రచారకులమైన మనలో ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిర్వహించుటకు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలసిన అవసరం ఉన్నది. సయ్యదినా ఇమామన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

"ప్రపంచం చాలా వేగంగా తన వినాశనం వైపు పరుగెడుతుంది. దానిని వినాశనం నుండి కాపాడవలెను. ఎందుకనగా నేడు అల్లాహ్ తాలా ముందు మోకరిల్లకుండా ఏ జాతి కూడ సురక్షితముగా ఉండదు. అందుకే ఆయా జాతులను కాపాడడం కోసం కేవలం ధార్మిక ప్రచారకులే నిర్ణయిత సంఖ్యలో, నిర్దేశిత ప్రామాణికంను పూర్తి చేయాలనే టార్గెట్ ఏర్పాటుచేసుకునే సమయం కాదిది. ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ యొక్క ఈ సందేశాన్ని చేరవేయుటకు కృషి చేయునట్లుగా జమాఅత్ వ్యవస్థలు తగిన ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలి. "

(అల్ ఫజల్, 8 జూన్ 2004)

శ్రోతలారా! నేటి వరకు ఏయే ప్రజల వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశం చేరలేదో, వందలాది సంకేతాలను చూసిన కూడ ఇంకా ధార్మిక ప్రచారకుల పిలుపు స్పందన లభించడం లేదో అలాంటి వారందరిని హెచ్చరిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు.

" ఓ వివేకవంతులారా! నా కార్తవ్యం ద్వార నన్ను గుర్తించండి. దేవుని సహాయం పొందువారి ద్వార బహిర్గతమయ్యే విధముగా ఒకవేళ నా ద్వారా ఆయా పనులు, సంకేతాలు బహిర్గతం కానిచో నిస్సందేహంగా మీరు నన్ను స్వీకరించకండి. కాని నా ద్వారా ఆయా పనులు మరియు సంకేతాలు బహిర్గతం అయినచో మిమ్ములను మీరు మూర్ఖత్వంతో వినాశనంలో పడవేసుకోకండి. అనుమానాలను వీడండి. అపోహల నుండి బయటికి రండి. ఒక పుణ్యాత్మున్ని అవమానించడం వలన ఆకాశ సామ్రాజ్యం కోపం చెందుతుంది, దానిని మీరు చూడలేక పోతున్నారు. దైవదూతల కన్నుల నుండి రక్తం కారుతుంది, దానిని మీరు చూడలేక పోతున్నారు. అల్లాహ్ తాలా పూర్తి ఆక్రోశంగా ఉన్నాడు. ప్రతిదీ భయంతో కంపిస్తున్నది. దీనిని అర్థం చేసుకునే తెలివి తేటలు మీకు ఎక్కడ ఉన్నాయి?. సమయస్ఫూర్తిని గుర్తించునట్టి ఆ కన్నులు ఎక్కడా?. ఆకాశంపై ఒక ఆదేశాన్ని జారి చేయడమైనది. మీరు దేవుని పట్ల కోపంగా ఉన్నారా?. ఇలా ఎందుకు చేశావని మీరు దేవున్ని అడుగగలరా?. ఓ మూర్ఖపు మానవుడు వీటన్నింటిని విడనాడుము. దైవంతో తలపడుట మీకు అంత మంచిది కాదు.

రండి ప్రజలారా! ఇక్కడే దివ్యజ్యోతిని పొందెదరు

మేము మీకు సంతృప్తికరమైన మార్గాలను తెలిపాము కావున అనుసరించండి.

చివరిలో మన ప్రియతమ ఇమాం హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఒక ప్రసంగ భాగాన్ని మీముందు వినిపించి నా ఉపన్యాసాన్ని ముగిస్తాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: " ప్రపంచాన్ని ఏకేశ్వర ఆరాధనపై సుస్థిర పర్చడానికి, ఒకే ధర్మంపై ఏకం చేయడానికి అవసరమున్న ప్రత్యేక అంశం ప్రచారం. అల్లాహ్ తాలా యొక్క ఈ సందేశాన్ని అందించాలి. రెండవది తమ గుణగణాలను ఉన్నతమైనవిగా తీర్చిదిద్దుకోవాలి. మూడవది దుఆల ద్వారా అల్లాహ్ తాలా యొక్క సహాయాన్ని ఆర్జించాలి. కావున నేడు ప్రతి అహ్మది మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వైపునకు తమను ఆపాదించుకొనువారు ఈ కర్తవ్యమును అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. అప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరింపజేయబడిన లక్ష్య సాధనను సాధించుటకు ఆవకాశం ఏర్పడును.

అల్లాహ్ తాలా మనందరికి ధార్మిక ప్రచార హక్కును దాని ప్రామాణికం మేరకు చెల్లించు భాగ్యాన్ని ప్రసాధించుగాకా! ఆమీన్.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

## దైవ ప్రచారపు ప్రాధాన్యత మరియు అహ్మదీయుల బాధ్యతలు.

అనువాదం: అల్లాహ్ వైపు పిలుచు సత్కార్యములోనరించు వాని కంటే ఉత్తముడెవడుండ గలడు. ఇదియుననుము నిశ్చయముగా నేను సంపూర్ణ విధేయులలోని వాడను. మంచిది, చెడుకు సమానం కానేరదు. చెడు మంచికి సమానము కాదు. ఉత్తమమైన దానిని ప్రోత్సహించుము. అప్పుడు నీకు అతనికి మధ్య శత్రుత్వమున్న వ్యక్తి కూడ హఠాత్తుగా ఒక ప్రాణ స్నేహితునిగా మారిపోవును. సహనమును పాటించు వారికే ఈ స్థానము ప్రసాదించబడును. గొప్ప అదృష్టము గల వానికే ఈ స్థానము ప్రసాదించబడును. (హామీమ్ సజ్దా : 34,35,36)

నలుదిక్కులకు సందేశాన్ని అందించడమే నేటి మన కర్తవ్యం – సత్యస్వభావంను కల్గియున్నవారు సన్మార్గమును పొందుటకు వచ్చెదరు.

గౌరవనీయులైన సభాధ్యక్షుల వారు, వేదికపై ఉన్న పెద్దలు మరియు శ్రోతలందరికి అస్సలాము అలైహికుం......

దైవ ప్రచార కార్యక్రమము ప్రవక్తల ప్రధాన కర్తవ్యమైనందున, ఇది గొప్ప వైభవమును సంతరించుకున్నది. స్వచ్ఛమైన దైవత్వపు స్థాపన కొరకు అల్లాహ్ తాలా ప్రవక్తలను ఈ ప్రపంచంలో అవతరింపజేస్తాడు. కావున ఈ ప్రపంచంలో అవతరించిన ప్రవక్తలందరు ప్రజలను " మీ నిజమైన సృష్టికర్త అల్లాహ్‌యే, మీరు కేవలం అతనినే ఆరాధించండి, అతని శక్తి సామర్థ్యములు మరియు సుగుణాలన్నింటిని విశ్వసించండి" అని తమ నిజమైన సృష్టి కర్తవైపు ఆహ్వానించారు. ఈ క్రమంలోనే మన ప్రియతమ నాయకులు, ప్రవక్తల తలమానికమైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉత్సాహంతో, ప్రాణాలను లెక్కచేయకుండా దైవ ప్రచార కర్తవ్య బాధ్యతలను నెరవేర్చిన విధానం ఎంతో శుభప్రదమైనదిగా, అద్భుతమైనదిగా మనకు కనిపిస్తుంది.

శ్రోతలారా! మన ప్రియతమ నాయకులు, సయ్యిదినా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవ ప్రచార కర్తవ్యమునకు మరియు ప్రచార ఉత్తమ విధానంనకు ఉదాహరణ మనకు మరెక్కడ కనిపించదు. ఒక ప్రవక్తగా, ఒక సందేశహరుడిగా వారి ప్రధాన కర్తవ్యముకూడ ఇదే. వారు (స) అల్లాహ్ తాలా ఆదేశానుసారం మానవ జాతిని అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించారు. అందుకే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో హుజూర్ (స) స్థాయిని "దైవాదేశపు దైవ ప్రచార కర్త" అని పేర్కొనడం జరిగింది. ఈ విశ్వంలోనే హుజూర్ (స) అత్యంత శ్రేష్ఠమైన స్వభావం కల్గినవారు. అందుకే వారు ప్రపంచీకులను కేవలం అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించడమే కాకుండా స్వయముగా దైవాదేశాలను ఆచరించి చూపించారు. అలా వారే అందరి కంటే ఎక్కువ అల్లాహ్ పట్ల విధేయత కల్గినవారు అని నిరూపించుకున్నారు. వారే బల్లిగ్ (అనగా సందేశాన్ని చేరవేయుము) అనే ఆదేశాన్ని ఆచరిస్తూ ప్రచారపు హక్కును చెల్లించి చూపించారు. వారు (స) గోప్యముగా మరియు బహిరంగముగా కూడ ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం వేళలో కూడ ప్రజలను అల్లాహ్‌వైపు ఆహ్వానించారు, రాత్రివేళలో కూడ అహ్వానించారు. మానవ జాతి శ్రేయస్సు పట్ల వారికి చాలా తపన ఉండేది. ఈ కారణం చేతనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఒక్కరికి ఇస్లాం యొక్క సందేశాన్ని అందించేవారు. వారు (స) పేదలకు మరియు దనవంతులకు కూడ సందేశాన్ని అందించారు. చక్రవర్తులకు, రాజులకు కూడ దైవ ప్రచారంను అందించారు. వారు (స) ఎదుటివారి అధికారం మరియు స్థాయిని చూసి ఎన్నడు ప్రభావితం కాలేదు. ఎల్లప్పుడు ఖుర్ఆన్ బోధనలను ప్రచారం చేస్తూ వాటి వివేకాన్ని, విజ్ఞతను ప్రజలకు తెలియజేసేవారు. ప్రచార కార్యక్రమాలనే తమ జీవన లక్ష్యముగా భావించేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హృదయంలో దైవ ప్రచారం కొరకు ఎంతో ఉత్సాహం ఉండేది. ప్రపంచం మార్గదర్శకం పొందాలని చింతించేవారు. ఇందుకోసం హుజూర్ (స) ఎంతగానో ప్రయత్నించేవారు. ఆ ప్రయత్నం హుజూర్ (స) గారి ఈ వాక్యము ద్వార తెలుస్తుంది. ఓ ప్రజలారా! నా ఉదాహరణ మరియు మీ ఉదాహరణ (వెలుగు కోసం) మంటను రాజేసిన వ్యక్తిని పోలినట్లు ఉన్నది. (ఆ వెలుతురును చూసి) క్రిములు, కీటకాలు వచ్చి ఆ మంటలో పడిపోతుంటాయి. ఆ వ్యక్తి వాటిని ప్రక్కకు త్రోసివేస్తుంటాడు. అయినా కూడ అవి ప్రక్కకు వెళ్ళిపోకుండా మరల ఆ మంటలోనే పడిపోతుంటాయి. నేను కూడ మిమ్ములను మంటలో పడకుండ ఉండడం కోసం మీ నడుములు పట్టుకొని ప్రక్కకు జరుపుతున్నాను. అయినా కూడ మీరు పిచ్చివారి వలే ఆ మంటలోనే పడిపోవడం కోసం పరుగెత్తుతున్నారు. (బుఖారి)

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్ల ప్రపంచానికి ఇస్లాం యొక్క ఎంతో అందమైన సందేశాన్ని అందించుటకు అన్ని రకాల వివేకవంతమైన మార్గములను అనుసరించారు. శుభవార్తలను, భవిష్యవాణులను అందిస్తూ కూడ ప్రచారం చేశారు. దేవుని ఆక్రోశాన్ని గుర్తుచేస్తూ, భయపెడుతూ ప్రపంచాన్ని హెచ్చరించారు. ఈ మార్గాలన్నింటిని కూడ హుజూర్ (స) ఎల్లప్పుడు మృదువుగా, సున్నితముగా, సహనంతో, ఓర్పుతో నడిచి చూపారు. దూషణలకు ప్రతిఫలముగా మంచితనంతో, ద్వేషానికి ప్రతిఫలముగా ప్రేమతో వ్యవహరిస్తూ సత్యానిదర్శనాన్ని చూపారు.

ప్రవక్తుత్వ 4వ సంవత్సరంలో అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశం అవతరించింది. అనగా ఫస్దఉ బిమా తూఉమరు వ అరిజ్ అనిల్ ముష్‌రికీన్ (అల్ హుజ్‌రాత్:95) అనువాదం: నీకు అందించు ఆదేశాలను నీవు స్పష్టముగా వారికి అందించుము. మరియు విగ్రహారాధకులనుండి దూరముగా ఉండుము. వ అన్‌జీర్ అషీరతకల్ అక్రబీన్ (షుఅరా:215) అనువాదం: నీ వంశీయులను అనగా సమీపబంధువులను కూడ భయపెట్టుము. ఈ ఆదేశాలను పాటిస్తూ హుజూర్ (స) సఫా పర్వతంపైకి చేరుకొని తమ వంశీయులందరిని వారి వారి తెగల పేర్లతో పిలిచి అందరిని ఏకం చేశారు. ఆపై వారిని " ఒకవేళ నేను ఈ పర్వతం వెనకాల ఒక పెద్ద సైన్యం ఉన్నదని, అది మీపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నదని తెల్పినచో మీరు నా మాటలను నమ్ముతారా?." అని ప్రశ్నించగా, అందుకు వారందరు ముక్త కంఠంతో ఎందుకు విశ్వసించము?, మేము తప్పకుండా విశ్వసించుతాము. ఎందుకనగా మీరు అబద్ధమాడినట్లుగా మేము ఎన్నడు వినలేదు, మీరు ఎల్లప్పుడు సత్యాన్నే పలికేవారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) వారికి ప్రవక్తుత్వ సందేశాన్ని అందించగా అక్కడున్నవారందరు " నీకు ఏమైంది! నీవు ఇందుకోసమే మా అందరిని ఏకం చేశావా? అని కోపగించుకున్నారు.

ఆ తరువాత హుజూర్ (స) తాయిఫ్ వారికి సందేశాన్ని అందించుటకు వెళ్ళినప్పుడు, అక్కడి ప్రజలు కొంతమంది ఆకతాయిలను, పోకరీలను హుజూర్ (స) వెనకాల పడునట్లు చేశారు. వారు హుజూర్ (స)ను రాళ్ళతో కొట్టారు. ఫలితముగా హుజూర్ (స) శరీరం రక్తంతో నిండిపోయింది. ఇలా దైవ మార్గంలో హుజూర్ (స) అన్ని రకాల కష్టాలను, దు:ఖాలను ఎదుర్కొన్నారు. అయినా కూడ ఆయా కష్టాలను, దు:ఖాలను అనుభవిస్తూ తమ బాధ్యతలను నెరవేర్చుతు వచ్చారు. ఇంత గొప్ప వైభవం మరియు నిలకడతత్వంనకు ఉదాహరణను ఈ ప్రాపంచిక చరిత్ర మరెక్కడ ప్రవేశపెట్టలేక పోయింది.

మక్కాకు చెందిన అవిశ్వాసులు మరొక ప్రయత్నం కూడ చేశారు. ఈ క్రమంలో వారు హుజూర్ (స) పిన్నాన్నతో హుజూర్ (స)ను ప్రచారం చేయకుండా అడ్డుకోమ్మని ఇందుకోసం అనేక రకాల ఆశలు, బహుమానాలను ఇస్తామని కూడ చెప్పారు. అయినా కూడ హుజూర్ (స) వారికి రెండే రెండు వాక్యాలలో ఈ విధముగా సమాధానం ఇచ్చారు. ఓ పిన్నాన్న ! ఒకవేళ వారు నా ఒక చేతిలో సూర్యున్ని మరొక చేతిలో చంద్రుడిని తీసికొచ్చి పెట్టినా కూడ నేను నా ప్రచార ధర్మంను వినాడను. నా కర్తవ్యాన్ని నేను నిర్వర్తిస్తూనే ఉంటాను. అల్లాహ్ తాలాయే నా ఈ కర్తవ్యాన్ని నెరవేర్చుతాడు.

శ్రోతలారా! మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ చారిత్రాత్మక సమాధానం మరియు ఉత్సాహం,

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



తపన మన ప్రచార కర్యకర్తలందరికి ఒక కార్యచరణ. కావున ప్రపంచపు ఏ శక్తి, ఏ అత్యాశ, ఏ గౌరవమర్యాదలు, ఏ అధికారం, ఏ ఆడంబరతలు మనలను మన లక్ష్యము నుండి దూరం చేయలేవు. నిజానికి మన అందరి దుఆ అల్లాహ్ తాలా సన్నిదిలో ఇలా ఉండాలి.

ఓ అల్లాహ్! ఉత్సాహం మరియు ఉత్తేజంలతో కూడిన ఒక అద్భుత శక్తిని నీవు నాకు ప్రసాదించుము.

తద్వారా నేను ధార్మిక సేవ కొరకు ఒక మతాభిమానిగా మారునట్లు,

ఆ మతాభిమానం నా మనస్సులో మతం కొరకు ఒక నిప్పును రాజేయునట్లు,

ఆ నిప్పురవ్వలు ఎల్లప్పుడు అసంఖ్యాకముగా ఆకాశంనకు చేరునట్లు చేయుము.

దైవ ప్రచారం కొరకు హుజూర్ (స) స్వయముగా బాధలను అనుభవించారు. ఆపై అల్లాహ్ తమకు అనుగ్రహించిన దైవిక శక్తితో దైవ మార్గంలో బాధలను అనుభవించడమే కాకుండా తమ ప్రాణాలను కూడ అర్పించునట్టి, అట్టి త్యాగాన్ని గర్వముగా భావించునట్టి ఎంతో మంది ధార్మిక ప్రచార కార్యకర్తలను తయారు చేశారు. ఇందుకు సంబంధించిన అనేక సంఘటనలు ఇస్లామీయ చరిత్రలో చాలా అధికముగా ఉన్నాయి. కాని ఈ భవధీయుడు సమయస్ఫూర్తితో కేవలం ఒక సంఘటనను ధార్మిక ప్రచారకులలో ఉత్తేజాన్ని నింపడం కోసం మీ ముందు వినిపిస్తున్నాడు.

బనూ ఆమీర్ తెగకు చెందిన నాయకుడు ఆమిర్ బిన్ తుఫైల్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ( నిజానికి అతడు అప్పటి వరకు ఇస్లాంను స్వీకరించలేదు కాని) “ నాకు మీ సందేశం చాలా నచ్చింది. కావున ఒకవేళ మీరు కొంతమందిని మా ప్రాంతానికి పంపించినచో బహుశా మా ప్రాంత ప్రజలు ఇస్లాంను స్వీకరించవచ్చును.” అని విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ (స) నజద్ ప్రాంతం విషయంలో నాకు భయముగా ఉన్నది అని తెలుపగా అబూ ఆమిర్ అందుకు నేను బాధ్యత తీసుకుంటాను అని మాట ఇచ్చాడు. ఆ తరువాత అతడు నజద్ చేరుకొని ముహమ్మద్ (స) అనుచరులకు నేను అభయాన్ని ఇచ్చాను అని ఆ ప్రాంత ప్రజలకు తెలిపాడు. ఈ 70 మంది ఖుర్ఆన్ కంఠస్తులు ఉదయం వేళ ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తూ నమాజ్‌లను చదివేవారు. రాత్రివేళలలో ప్రత్యేక ప్రార్థనలు దుఆలు చేసేవారు. ఆ బృంధ నాయకులు హ్రామ్ బిన్ మిల్హాన్ రజియల్లాహ్ అన్హు సలీం తెగవారికి సందేశాన్ని అందించారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరుపున సలాంలతో కూడిన లేఖను అందిస్తూ “ ఓ బయిరే మవూన ప్రజలారా! మీ వైపు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా వచ్చాను. కావున మీరు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించండి” అని అన్నారు. ఆ సందర్భములోనే ఒక దుష్టుడు వెనక నుండి వారిపై భర్చితో దాడి చేశాడు. ఆ దాడి వలన రక్తం ఎగిసిపడుతూ కారిపోసాగింది. అలా ఆ ధార్మిక ప్రచార కర్త ఫుజ్త్ రబ్బిల్ కాఅబ అని నినాదించారు. అనగా అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు. కాఅబ దేవుని ప్రమాణం! నేను విజయాన్ని సాధించాను. ఆ తరువాత వారు తమ రక్తాన్ని చేతిలో తీసుకొని తలపై, ముఖానికి రాసుకున్నారు. ఆ తరువాత మిగిలిన అనుచరులపై కూడ ఆ దుష్టులు దాడులు చేశారు. ఆ దాడిలో 70 మంది ధార్మిక ప్రచార కర్తలు వీరమరణం పొందారు. (బుఖారి)

శ్రోతలారా! రాత్రింభవళ్ళు కృషి చేయగా, కష్టపడగా, దుఆలు చేయగా, త్యాగాలు, అర్పించడం వంటివి చేయగా, సహనంను పాటించగా చివరికి ఒక గొప్ప విప్లవం ఏర్పడింది. ఆ విప్లవాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

“ అపవిత్రముగా ఉన్నటు వంటి ఒక జాతిని అపవిత్రత నుండి వేరుచేసి పావనుల స్థాయికి తీసుకరావడం జరిగింది. ఆధ్యాత్మిక ఆకలి దప్పికలతో మరణించినవారికి ఆధ్యాత్మికపరమైన అత్యంత శక్తివంతమైన ఆహార పానియాలను అందించడం జరిగింది. వారిని పాశవికతనం నుండి మానవులుగా తీర్చిదిద్దడం జరిగింది. మానవుల నుండి నాగరికత గల మానవులుగా తీర్చిదిద్దడం జరిగింది. నాగరికత గల మానవుల నుండి సంపూర్ణ మానవులుగా తీర్చిదిద్దడం జరిగింది. వారికి దైవమే కనిపించు స్థాయి మేరకు సంకేతాలను చూపించడం జరిగింది. వారిలో ఎంతటి పరివర్తనంను తీసుకవచ్చారనగా చివరికి వారు దైవదూతలతో చేతులు కలుపుకునే స్థాయికి చేరుకున్నారు. ఇంతటి ప్రభావం మరే ఇతర ప్రవక్తల ద్వారా వారి జాతి ప్రజలపై ప్రదర్శింపబడలేదు. ఎందుకనగా వారి సాన్నిహిత్యం సంపూర్ణమైనది కాదు.

(హఖీఖతుల్ వహీ పుట 118)

మరల ఇలా తెలిపారు.

“ ఎడారి ప్రాంతమైన అరబ్ దేశంలో ఒక అద్భుతం జరిగింది. లక్షలాది మృతులు కొన్ని రోజులలోనే ప్రాణాలను పోసుకున్నారు. తరతరాలుగా అజ్ఞానంలో ఉన్నవారు దైవ జనులుగా మారిపోయారు. అందులు చూపును పొందారు, మూగవారు దైవజ్ఞానమును బోధించసాగారు. ప్రపంచంలో ఎన్నడు కనీ వినీ ఎరుగుని స్థాయిలో ఒక్కసారిగా గొప్ప విప్లవం వచ్చింది. ఆ విప్లవం ఏమిటో తెలుసా?. ఆ విప్లవం ఒక దైవ సమర్పికుడి అర్ధరాత్రుల దుఆలు. అవే ప్రపంచంలో ఒక అలజడిని సృష్టించాయి. ఒక నిరక్ష్యరాస్యుడి, నిస్సహాయుడి ద్వారా ఎన్నో అద్భుత దృశ్యాలు కన్నులకు కనిపించసాగాయి. ”

(రూహాని ఖజాయిన్‌సంపుటి 8, పుట 10-11)

యూరప్‌కు చెందిన అజ్ఞానులు ఈ ప్రవక్త సంపూర్ణుడు కాదని ,

పాశవిక జాతిలో ధర్మాన్ని వ్యాపింపజేయడం ఏమైన కష్టమైన పనియా?అని అంటారు..

నిజానికి పాశవిక జాతిని మానవులుగా తీర్చిదిద్దడమే ఒక అద్భుతం.

ప్రవక్తుత్వ గొప్పతనం కూడ అట్టి కార్యరూపం ద్వారనే బహిర్గతమవుతుంది.

శ్రోతలారా! నేటి కాలంలో మన ప్రియతమ నాయకులు గౌరవనీయులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారిని సంపూర్ణముగా అనుసరిస్తూ, విధేయతను కనబరుస్తూ దైవ ప్రచార పవిత్ర కార్యదీక్ష బాధ్యతను అహ్మదియ్య జమాఅత్ చేపట్టింది. ఏప్రిల్ 1883లో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కలను చూశారు. ఒకచోట ఒక గొప్ప చక్రవర్తి గుడారంను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ప్రపంచ భవిష్యత్తును గూర్చి తీర్మానాలు చేయడం జరుగుతుంది. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఆ సమయంలో నేను ఆ కార్యాలయపు రక్షణాధికారిగా లేదా పర్యవేక్షకుడిగా నియమించబడియున్నాను. కార్యాలయంలో ఎలాగైతే దస్తావేజులు ఉంటాయో అలాగే అక్కడ కూడ దస్తావేజులు పడిఉన్నాయి. అంతలోనే ఒక గుమస్తా లేదా ఒక సేవకుడు పరుగెత్తుకుంటూ వచ్చి ముసల్మానుల దస్తావేజును ప్రవేశపెట్టమని ఆదేశించడమైనది, కావున త్వరగా తీసుకరండి అని తెల్పుతాడు. హుజూర్ మరల ఇలా తెలిపారు. ఈ కల ద్వారా అల్లాహ్ తాలా ఈ కాలంలో ముసల్మానుల సంస్కరణ కోసం పూర్తి శ్రద్ధను కేటాయించాడని తెలుస్తుంది. అందుకే అల్లాహ్ తాలా ఆ లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం తన సందేశంతో పాటు తన మసీహ్ మౌవూద్‌ను కూడ ఈ ప్రపంచానికి పంపించాడు.

శ్రోతలారా! సంస్కరణపు పిలుపును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రత్యేక కార్యాచరణగా నిర్ధారించారు. తోడుగా తమ జమాఅత్‌సభ్యులను కూడ పాల్గొనేలా చేశారు. ఈ ఆకాశ పిలుపును వారు (అ) మొత్తం ప్రపంచ సంస్కరణ కొరకు తీసుకవచ్చారు. ఆ పిలుపు నేను ప్రారంభములో పారాయణం చేసిన సూక్తిలో గలదు. ఆ పిలుపు అల్లాహ్ తాలా వైపు నుండి వస్తుంది. ప్రజలను ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు ఆహ్వానిస్తుంది. ఆ పిలుపు సమయానుకూలమైనది, ప్రాధాన్యత కల్గినది. శత్రువుల అరుపులను చాలా వెనకాలకు త్రోసివేస్తూ నలువైపులకు విస్తరిస్తుంది. ఆ పిలుపుకు సహాయంను అందించడం కోసం అల్లాహ్ తాలా యొక్క దైవదూతలు కూడ ఆకాశం నుండి దిగివస్తారు. ఆ పిలుపును భూమండలపు నలు దిక్కులకు విస్తరింపజేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తారు. ఆ

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

పిలుపు అణిచివేయడానికి ప్రయత్నించువారిని, కంకణం కట్టుకొనువారిని అందరిని మట్టిలో కనుమరుగు చేస్తారు. వారు ఇబ్రాహీం కాలం నాటి నమ్రూద్ అయినా కాని, మూసా అలహిస్సలాం కాలానికి చెందిన ఫిర్ఔన్ అయినా గాని, లేదా మన ప్రియతమ నాయకులు, ఆదర్శమూర్తి హజ్రత్ ముహమ్మద్‌ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి అబూజహల్ లేదా అబూ లహబ్ గాని లేదా మన ప్రియతమ నాయకుని సత్యదాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలనికి చెందిన డాక్టర్ డ్యూయి లేదా పండిత్ లేఖ్రాం గాని లేదా అబ్దుల్లా ఆథం గాని.

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ తమ ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అడుగుజాడలో నడస్తు దైవ ప్రచార పానియాన్ని సేవించారు. తమ రచనల ద్వారా, తమ ఉపన్యాసాల ద్వారా, తమ ఉపదేశాల ద్వార ఈ సృష్టికర్త యొక్క స్వచ్ఛమైన అవగాహనను, పరిజ్ఞానాన్ని నదిల ప్రవహింపజేశారు. ఆపై ప్రజానికాన్ని అన్యారాధనల నుండి బయటికి తీసుకవచ్చి నిజమైన విశ్వాసపు సంపదలను అనుగ్రహించారు. వారి ప్రచార కార్యక్రమాల ఫలితముగానే అల్లాహ్ తాలా ఇట్టి ప్రధాన బాధ్యతను నెరవేర్చునట్టి వారికి తమ సర్వస్వంను అర్పించునట్టి ఒక జమాఅత్‌ను అనుగ్రహించాడు. చివరికి వారు తమ ప్రియమైన ప్రాణాలను కూడ అర్పించుటకు వెనకాడలేదు. వారిలో ఒకరు రాజకుమారులైన హజ్రత్ అబ్దుల్లతీఫ్ షహీద్ రజియల్లాహు తాలా అన్హు గారు. వారు ఎంతో నిలకడను ప్రదర్శిస్తూ తమ రక్తాన్ని దారపోసి కర్బలా భూభాగంను తమ విధేయతతో అలంకరించారు. కాని సత్యాన్ని వీడలేదు. అదే విధముగా హజ్రత్ హాఫిజ్ హకీం మౌల్వీ నూరొద్దీన్ గారు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదిలో ఇలా వ్రాసారు: " ఒకవేళ మీరు అనుమతించినచో నేను నా ఉద్యోగాన్ని వదులుకొని రాత్రింభవళ్ళు మీ సన్నిధిలో ఉంటూ మీకు సేవ చేసుకుంటాను. మరల మీరు నాకు అనుమతించినచో నేను నా బాంధవ్యాలన్నింటిని వదులుకొని ప్రపంచం మొత్తం తిరుగుతూ ప్రజలను సత్యధర్మం వైపు ఆహ్వానిస్తాను, మరియు ఈ మార్గంలోనే చివరికి ప్రాణాలను అర్పిస్తాను. " (ఫతహ్ ఇస్లాం పుట 36)

ఈ ప్రేమాభిమానాలతో కూడిన కర్తవ్యం రక్తాన్ని చిందించకుండా అభివృద్ధి చెందవు.

ఈ మార్గంలో ప్రాణాలకు లెక్క ఏమున్నది?. అర్పించవలసి వచ్చినను అర్పించెదము.

శ్రోతలారా! అహ్మదీయులు నేటికి తమ రక్తాన్ని చిందిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు చూపిన క్రమంలో ఆ నక్షత్ర మండలంను సుందరీకరిస్తున్నారు.

11 జనవరి 2023 రాత్రి వేళ ఆకాశం ఒక అద్భుత దృశ్యాన్ని చూసినట్లు ఆరోజున మనకు అర్థం అవుతుంది. దొరికి చెందిన వాస్తవ్యులు హజ్రత్ బిలాల్, సమీ, యాసిర్, ఖబీబ్, హరామ్ బిన్ మిల్‌హాన్ మరియు అబ్దులతీఫ్‌లకు చెందిన ఆత్మలు నింగికి ఎగిసాయి. శ్రోతలారా! ఆఫ్రీకా ఖండానికి చెందిన బుకీనాఫాసూ దేశంలో జనవరి 11వ తేదిన ఇషా నమాజ్ సమయంలో 9 మంది మహనీయులను మస్జిద్ ఆవరణంలో మిగిలిన నమాజీల ముందు ఇస్లాం అహ్మదియ్యత్‌ను తిరస్కరించనందున ఒక్కొక్కరిని తూపాకితో కాల్చి అమరులను చేయడం జరిగింది. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగం 20 జనవరి 2023లో ఆయా అమరులను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు.

" వీరు అహ్మదియ్యత్ యొక్క ప్రకాశవంతమైన నక్షత్రాలు. వీరు తమ వెనకాల ఒక ఆదర్శాన్ని విడిచి వెళ్ళారు. అల్లాహ్ తాలా వారి పిల్లలు, వారి వంశీయులలో స్వచ్ఛతను విధేయతను పెంచుగాక! వారిని అమరులను చేసి ఆ ప్రాంతంలో అహ్మదియ్యత్‌ను అంతమొందించామని శత్రువులు భావిస్తున్నారు. కాని ఇన్షా అల్లాహ్ తాలా గతంలో కన్న ఎక్కువగా అహ్మదియ్యత్ పెరుగుతుంది, విస్తరిస్తుంది.

అల్లాహ్ తాలా స్వయముగా వారి కౄరత్వాన్ని, దుష్టత్వాలను అంతమొందించుగాకా!

అతడే నలువైపుల అహ్మదీయులకు అహ్మదీయులను వాస్తవ్యులను చేయుగాకా!.

మన ప్రియతమ నాయకుని సత్యనిదర్శనంను నేటికాలంపై బహిర్గతం చేయుగాకా!

ప్రపంచంలో అహ్మదియ్యత్‌యే విజయాన్ని, సఫలతలను సాధించుగాకా!

హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఇలా తెలిపారు. ఒకసారి వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధిలో ఒకగదిలో కూర్చున్నారు. హుజూర్ (అ) ఒక పుస్తకాన్ని రచిస్తున్నారు. ఆ సమయంలో ఎవరో ఒకరు తలుపును గట్టిగా కొట్టారు. వారు ఎవరు? ఏ కారణం చేత వచ్చారు? తెలుసుకొమ్మని నన్ను హుజూర్ (అ) పంపించారు. నేను తలుపు తెరిచి చూడగా మౌల్వీ సయ్యద్ అహసన్ అమ్రోహి గారు ఈ రోజు వారు ఫలాన నగరంలో ఒక అహ్మదీయేతర మౌల్వీతో వాగ్వివాదం చేశారని, అందులో ఆ మౌల్వీని ఓడించారని, మౌల్వీ నిస్సహాయుడైనాడని, సమాధానం ఇవ్వలేక పోయాడనే శుభవార్తను అందించమని పంపినట్లు ఆ వ్యక్తి చెప్పాడు. హజ్రత్ ముఫ్తి సాహెబ్ మరల ఇలా తెలిపారు. నేను ఈ విషయం మొత్తాన్ని హుజూర్ (అ)కు వినిపించినపుడు హుజూర్ ఆ విషయాన్ని విన్న తరువాత చిరునవ్వు నవ్వి "ఆ వ్యక్తి తలుపును కొట్టిన విధానం మరియు విజయపు ఘటనను వినిపించు పద్ధతిని చూసి బహుశా యూరప్ ఖండం మొత్తం ఇస్లాంను స్వీకరించిందనే శుభవార్తను తెల్పుటకు వచ్చినట్లు ఉన్నాడని నేను భావించాను" అని అన్నారు.

మొత్తానికి హుజూర్ అలైహిస్సలాం ద్వారనే అమెరికాలో మొదటి వ్యక్తి జాన్ అలెగ్జేండర్ రసుల్ వెబ్ గారు ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత ఇస్లాం శత్రువైన జాన్ అలెగ్జేండర్ డూయి మరియు అతని మిషన్ అపజయం పొందిన మహెత్తరమైన సంకేతం ద్వారా ఆ నూతన ప్రపంచంలో హుజూర్ (అ) గారు చాలా ప్రాచుర్యంను పొందారు. హుజూర్ (అ) గారి రచనలను ఆంగ్లేయ భాషలోకి అనువాదిస్తూ రివ్యూవ్యూ ఆఫ్ రిలీజియన్ ద్వారా హుజూర్ (అ) జీవితంలోనే తూర్పు మరియు పశ్చిమ దేశాల వరకు అహ్మదియ్యత్ చేరుకున్నది. ప్రపంచంలోని తత్వవేత్తలు, విజ్ఞానవంతులు హుజూర్ (అ) సేవలను కొనియాడారు. అభినందించారు.

1893వ సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రత్యేక దైవవాణి ద్వారా అత్తబ్లీఘ్ " ప్రచారం " అనే పేరుతో అనర్ఘళమైన, సరళమైన అరబి భాషలో ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో వారు (అ) భారతదేశానికి చెందిన మరియు అరబ్, ఈరాన్, ఈజిప్ట్ వంటి ఇతర దేశాల ఆస్థాన పండితులకు, సూఫీలకు, దర్గాల పర్యవేక్షకులకు, పీరులకు తమ సందేశాన్ని అందించారు. అత్తబ్లీఘ్‌ను గూర్చి ఒక అరబి విద్యాంసుడు ఇలా తెలిపారు " ఆ లేఖను చదువుచుండగా మనస్సులో ఎంతటి ఆతృత కల్గిందనగా తల వెంట్రుకలను సరిచేసుకుంటూనే ఖాదియాన్ చేరుకోవాలని అనిపించింది." అదే విధముగా తరాబ్లిస్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త సయ్యద్ ముహమ్మద్ సయీద్ షామి గారు ఆ లేఖను చదివి నిర్మొహమాటంగా ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఇలాంటి వాక్యములను అరబ్‌లు కూడ వ్రాయలేరు. ఈ రచనకు ముగ్దులై వారు బైఅత్ కూడ చేశారు.

అదే విధముగా వారు అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అడుగుజాడలో నడుస్తూ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కాలంలో ఈరాన్ మరియు ఈజిప్ట్ రాజులకు లేఖలు వ్రాసిన విధముగానే వారు (అ) కూడ విక్టోరియా మహారాణికి ఇస్లాం యొక్క సందేశాన్ని అందించారు. వారు (అ) ఆ లేఖలో ఇతర అంశాలతో

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహాదీస్ బోధనలు | **"ఒక మునల్మానుడి విశిష్ఠ లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

పాటు ఈ విధముగా వ్రాసారు. ఓ మహారాణి! మీరు ఇస్లాంను స్వీకరించండి ఫలితముగా మీరు కూడ శాంతియుతముగా ఉంటారు. ఓ మహారాణి! మీరు ముసల్మానురాలిగా మారండి! మీ సామ్రాజ్యం సురక్షితముగా ఉంటుంది. మహారాణి కి ఈ లేఖ అందిన వెంటనే మహారాణి కృతజ్ఞతలతో కూడిన సమాధానం ఇచ్చారు. అంతేగాకా హుజూర్ (అ) గారి రచనలన్నింటిని కూడ పంపించమని కోరారు. చివరి వయస్సులో మహారాణికి ఇస్లాంతో చాలా ప్రత్యేక అభిమానం పెరిగిపోయింది. ఫలితముగా ఆ మహారాణి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరును చాలా గౌరవప్రదముగా ఉచ్చరించేవారు.

శ్రోతలారా! హుజూర్ (అ) గారి జీవితం మొత్తం ధార్మిక ప్రచారంలోనే గడిచిపోయింది. చివరికి శత్రువులు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ధార్మిక ప్రచారం కొరకు అన్ని రకాల మార్గాలను అవలంభించారనే విషయాన్ని అంగీకరించారు. విలియం కేష్, డి, ఎస్ ఓ ఓ బి ఈ తమ పుస్తకం ఎక్స్‌పెన్షన్ ఆఫ్ ఇస్లాంలో ఈ విధముగా వ్రాసారు:

" అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఒక సఫలీకృత ధార్మిక ప్రచార కర్తగా ప్రాచుర్యంను సాధించారు. వారు నేటి కాలపు అన్ని రకాల మాధ్యమాలను ప్రచారం కోసం ఉపయోగించారు. వార్తపత్రికలు, సంచికలు, వార పత్రికలను ప్రారంభించారు. అనేక సాహిత్యపుటలను రూపొందించారు. ...... ఫలితముగా ఇస్లాం అభివృద్ధి చెందడమే గాకుండా ప్రపంచంలో ఉన్న అన్ని మతాలను చాలెంజ్ కూడ చేస్తుంది. "

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రచార కార్యక్రమాలను, వాటి ఫలితముగా లభించిన విజయాలను గూర్చి ప్రస్తావించుతూ సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తమ పుస్తకం దావతుల్ అమీర్‌లోని పుట 256లో ఈ విధముగా పేర్కొన్నారు:

" చివరికి అల్లాహ్ తాలా తెల్పినట్లుగానే జరిగింది. ఒక వ్యక్తి ఒంటరిగా, చిన్నపాటి ప్రాంగణంలో అటుఇటు తిరుగుతూ తమ దైవవాణులను వ్రాసుకునేవారు, ప్రపంచం మొత్తం తమను స్వీకరిస్తుందనే శుభవార్తలను అందించేవారు. వాస్తవానికి ఆ సమయంలో వారిని వారి ఇరుగు పొరుగు వారు కూడ గుర్తించేవారు కాదు. ఎన్నో ఆటంకాలు కల్పించినప్పటికి అల్లాహ్ సహాయ సహకారాలతో ప్రాముఖ్యతను సాధించారు. ఒక మేఘం వలే ఆవహించారు. ........ఆకాశం మొత్తం వ్యాపించారు. భారతదేశంలో వర్షించారు, ఆఫ్ఘానిస్తాన్‌లో వర్షించారు, అరబ్‌లో వర్షించారు, ఈజిప్ట్‌లో వర్షించారు, సెలెవన్‌లో వర్షించారు, బుఖారలో వర్షించారు, తూర్పు ఆఫ్రికాలో వర్షించారు, మారిషెస్‌లో వర్షించారు, దక్షిణ ఆఫ్రీకాలో వర్షించారు, పశ్చిమ ఆఫ్రీకా దేశాలలో వర్షించారు, నైజీరియా, గోల్డ్‌కోస్ట్, సెరలేవన్‌లో వర్షించారు, ఆస్ట్రేలియాలో వర్షించారు, ఇంగ్లాండ్ మరియు జర్మనీ మరియు రష్యా దేశాలలో వర్షించారు, అమెరికాకు చేరుకొని తొలకరి జల్లును కురిపించారు. నిజం చెప్పాలంటే ప్రపంచంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన అహ్మదియ్య జమాఅత్‌లేని ఖండమే లేదు. వారి జమాఅత్‌లో చేరని మతస్థులు లేరు. క్రైస్తవం, హైందవం, బౌద్ధం, ఫారసీ, సిక్కులు, యూదులు అన్ని జాతులకు చెందిన వారు వారిని విశ్వసించారు. యురోపియన్, అమెరికన్, ఆఫ్రికన్, ఆసియన్ ఖండాలకు చెందిన వారు కూడ వారిని విశ్వసించారు. ఒకవేళ వారు సమయానికి ముందు ప్రకటించిన ఈ విషయాలు నిజానికి అల్లాహ్ తెల్పిన వాస్తవాలు కానిచో మరి ఆ భవిష్యవాణులు ఎలా పూర్తి గావించబడ్డాయి?. యూరప్ మరియు అమెరికాకు చెందిన వారు ఇంతకు ముందు ఇస్లాంను కనుమరుగు చేయుటకు ప్రయత్నించేవారు కాని, నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వలన వారినే ఇస్లాం కనుమరుగు చేస్తుండడం ఆశ్చర్యకర విషయం కాదా!. ఇతర వర్గీయుల చేతులలో పదే పదే ఓటిమికి గురి అవుతున్న ఆ ఇస్లాంయే నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఫలితముగా శ్రతువులను అన్ని రంగాలలో ఓడిస్తున్నది. ఇస్లాం సమాజంను అభివృద్ధి చేస్తుంది. ఫల్ హంద్‌లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. నిజం చెప్పాలంటే నేటి పరిస్థితులను చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ వ్యాప్తముగా 216 దేశాలలో విస్తరించింది. ఒక విధముగా చెప్పాలంటే నేడు అహ్మదియ్య ప్రపంచంపై సూర్యస్తమయమే లేదు. అల్ హందులిల్లాహ్.

ఆకాశంలో దైవ ప్రచారం కొరకు ఒక కోలహల వాతవరణం నెలకొనుచున్నది.

సహృదయులపై దైవదూతల అవతరణలు కొనసాగుచున్నాయి. ..

ధార్మిక తోటలో ఒక కోమలమైన పువ్వు వికసించింది. ..

వసంత వనంలో నుండి మైమరిపింపజేయు చల్లని గాలి వీస్తున్నది.

నేడు ఈ పూతోటలోనే సుఖము, సౌఖ్యములు ఉన్నాయి ఓ ప్రజలారా!

ముళ్ళ పొదలలో నివాసం ఉంటున్న ఓ శరణార్థులారా! సమయం తక్కువగా ఉన్నది త్వరత్వరగా ఈ తోటలోకి ప్రవేశించండి!!....

శ్రోతలారా! ధార్మిక ప్రచార ప్రధాన కర్తవ్యంను గూర్చి సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" తన కంటూ ఒక దైవం ఉన్నాడని గ్రహించని వ్యక్తి ఎంతో దురదృష్టవంతుడు. అతడు సర్వాధికారి. మన అల్లాహ్‌యే మన స్వర్గము . మన సర్వానందములు మన అల్లాహ్ యందే గలవు. ఎందుకనగా మేమతనిని తిలకించితిమి. అందములన్నియు అతనిలో పొందితిమి. ఈ సంపత్తిని ప్రాణాలర్పించైన కొనుగోలు చేయవచ్చును. సర్వస్వము ధారపోసైన ఈ ముత్యమును కొనవచ్చును. ఓ దురదృష్టవంతులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము, ఇదియే మీ దాహము తీర్చును. ఇది జీవనమిచ్చు చెలిమ, ఇదియే మిమ్ము రక్షించును. నేనేమి చేయవలయును?, ఈ శుభవార్తను ప్రజల హృదయాలలో నాటుటకు నేను ఏ విధానమును ఎంచుకోవలెను?. ఇతడే మీ అల్లాహ్! అని ప్రజలు ఆలకించుటకు, తెలుసుకొనుటకు నేను ఏ విధముగా చాటింపవలెను?. ప్రజలు ఆసక్తితో వినుటకు నేను వారి చెవులకు ఏ విధమైన చికిత్స చేయవలెను?.

(కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్‌సంపుటి 19, పుట 21-22)

శ్రోతలారా! ధార్మిక ప్రచార కార్యక్రమమును గూర్చి సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చింతనను కూడ వినండి!.

" మా ఆధీనంలో ఉన్నచో మేము ఫకీరుల వలే ఇంటింటికి తిరిగి అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన ధర్మమును గూర్చి ప్రచారం చేసేవారము. ప్రపంచ వ్యాప్తముగా విస్తరించినటు వంటి అన్యారాధన మరియు విగ్రహారాధనల వినాశనం నుండి ప్రజలను కాపాడేవారము. ఇందుకోసం మా జీవితాలనే అర్పించవలసి వచ్చినను, చివరికి ప్రాణాలనే త్యజించవలసి వచ్చినను వెనుకాడేవారము కాదు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 391)

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తమ మనస్సులో ధార్మిక ప్రచారం కొరకు ఉన్నటు వంటి ఉత్సాహంను జమాఅత్ సభ్యులలో నింపుటకు మరియు వారిని ఈ మైదానంలోకి దూకునట్లు చేయుచూ ఇలా ఉపదేశించారు.

"నేడు అల్లాహ్ వైభవంతో ఉన్నాడు. మీకు, ఆం మీకు, మీ అందరికి తన వైభవం వైపు ఆహ్వానించు బాధ్యతను అప్పగిస్తున్నాడు. ఓ ఆకాశ సామ్రాజ్యపు విద్వాంసులారా! ఓ ఆకాశ సామ్రాజ్యపు విద్వాంసులారా! మరొక్క సారి ఆ వైభవాన్ని ప్రపంచీకుల చెవులు పగిలిపోయేలా చాలా బలంగా మారుమ్రోగించండి. మరొక్కసారి మీ గుండెలోని రక్తాన్ని నరనరాలలోకి ప్రవేశింపజేసుకొనుడు. ఫలితముగా ఆకాశపు సింహాసనం కంపించి పోవలెను. దైవదూతలు కూడ వణికిపోవలెను. మీ గుండెలను చలింపజేయునట్టి మీ అభ్యర్థనలు, మీ నినాధాలు, మీ దైవేకత్వపు సాక్ష్యాలు దేవున్ని ఈ భూమండలంపైకి అవతరింపజేయునవి కావలెయును. ఈ భూమండలంపై మరల అల్లాహ్ సామ్రాజ్యం సుస్థిరపర్చవలెను. " (సేరే రూహాని)

మరల ఇలా తెలిపారు: "ధార్మిక ప్రచారంలో సఫలీకృతులు కావడానికి మీ మనస్సులో, మీ గుండెలలో ప్రజలు తప్పకుండా మార్గదర్శకం పొందాలనే భావజాలంను ఏర్పర్చుకోవలెను. చూడండి! ప్రవక్తలు వాదోపవాదాల వలన విజయాలను సాధించరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎక్కడెక్కడ వాదోపవాదాలు చేశారు. నిజానికి ప్రవక్తల సంకల్పమే వారిని సఫలీకృతులను చేస్తుంది. ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి లా అల్లక బాఖిఉన్నఫుసుక అల్లా యకూను మోమినీన్ అని తెలిపాడు. ప్రజలు విశ్వసించాలనే భావజాలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదిలో ఎంతగా నాటుకపోయిందనగా చివరికి ఆ భావజాలమే వారి మనస్సును కృంగిపోయేలా చేసింది. దీనిని బట్టి హుజూర్ (స) మనస్సులో ఎంతటి బాధ ఉండేదో అర్థమవుతుంది. ధార్మిక ప్రచారంలో సఫలీకృతులు కావడానికి గల రహస్యం కూడ ఇదే. మానవులు ఈ తపనతో ముందుకు వెళ్ళాలి. ప్రజలకు నచ్చజెప్పాలి అనే గట్టి నమ్మకం ఉండాలి. ఇలాంటి నమ్మకంతో ప్రజలు బయలుదేరినప్పుడే గొప్పగొప్ప విషయాలను ప్రజలు విశ్వసించేలా చేయగలరు. గొప్పగొప్ప వాదోపవాదాలు చేయునట్టి పండితుల కంటే ఇలాంటి నమ్మకంతో బయలుదేరు వారితోనే ఎక్కువ మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించినట్లుగా కనబడుతుంది. ప్రజలు ఎందుకు సత్యాన్ని స్వీకరించడం లేదు, ఎందుకు తప్పుడు మార్గంలో నే ఉంటున్నారు అనే చింతన ఒక ధార్మిక ప్రచారకుడి మనస్సులో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 23 JAN 2025, Issue No - 4.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

కల్గినప్పుడే ఆ ధార్మిక ప్రచారకుడు సఫలీకృతడు అవుతాడు. ధార్మిక ప్రచార విజయానికి ఇదే సోపానం. దీని తరువాత మరే హితోపదేశ ఆవశ్యకత ఉండదు. మిగిలిన ఉపదేశాలు కొనసాగుతూనే ఉంటాయి. "(అల్ ఫజల్ 29 జనవరి 1924)

అదే విధముగా వారు (రజి) మరొక జుమా ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు: ఎవరైతే అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకుంటారో, తమ సత్ప్రవర్తన ద్వార ప్రజల మనస్సును గెలుచు కుంటారో, తమ మంచితనం మరియు సత్కార్యములు, నిష్టాపరతల వలన ప్రజల విశ్వాసాన్ని సాధిస్తారో, మంచి నడవడికను, మంచి వ్యవహారమును కల్గియుంటారో అలాంటి వారి ప్రతి కదలిక ప్రచారమే అవుతుంది. వారి ప్రతి పలుకు ప్రచారం అవుతుంది. వారి ప్రతి పని ప్రచారంగా నిలుస్తుంది. వారి ప్రతి శ్వాస ప్రచారంగా మారుతుంది. ప్రపంచపు ఏ శక్తి కూడ వారిని వారి మంచితనపు ప్రభావం నుండి దూరం చేయలేదు. వారి మాటలను వినడానికి ఇష్టపడనివారు, వారి ముఖాన్ని చూడకుండ చాటేసేవారు కూడ వారి వ్యవహారి శైలిని చూసి వారి పాదాల నుండి శుభములను పొందాలని ఆకాంక్షిస్తుంటారు. కావున ఇలాంటి నడవడికను, ఇలాంటి ఉదారమైన ఆదర్శమును అవలంభించుము. తద్వారా నీ ఉనికి కూడ ఒక ప్రచార అస్త్రంగా మారుతుంది. సూర్యున్ని చూసిన తరువాత మానవునికి ఎలాంటి సాక్ష్యం అవసరం ఉండదో అదే విధముగా ఒక వ్యక్తి మిమ్ములను చూసినప్పుడు మిర్జా సాహెబ్ అసత్యవంతుడు కాదు అనే ఆలోచనలే కలుగవలెయును. ...... కావున మీరు మీ నడవడికను అందుకు అనుగుణముగా మార్చుకొనుము. అప్పుడే ప్రపంచం మిమ్ములను అనుసరిస్తుంది. ప్రపంచం మిమ్ములను ప్రేమిస్తుంది. ప్రపంచం మీ నీడలో సేద తీరాలనుకొంటుంది. (24 జులై 1953 జుమా ప్రసంగం)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

ఇస్లాం ప్రచారం కొరకు అల్లాహ్ తాలా నా మనస్సులో రాజేసిన ఈ ఉత్సాహం నేడు వేలాది మంది అహ్మదీయుల గుండెలలో రాజేసుకున్నది. దీనిని ఎవరు కూడ ఆర్పలేరు. ఈ పవిత్రమైన న్యాసమును కాపాడండి. నేను సర్వశక్తివంతుడైన అల్లాహ్ పేరుతో ప్రమాణం చేసి చెబుతున్నాను. ఒకవేళ మీరు ఈ తేజోవంతమైన కాంతికి న్యాసవంతులైనచో అల్లాహ్ తాలా ఎన్నడు ఈ తేజస్సును ఆర్పివేయడు. ఈ తేజస్సు ఇంకా వెలుగొందుతుంది, విస్తరిస్తుంది. ఒకరి నుండి మరొకరికి కాంతిని పంచుతూ వెళుతుంది. ఈ భూమండలం మొత్తాన్ని ఆక్రమిస్తుంది. అన్ని రకాల అంధాకారాలను కాంతిమయముగా మార్చుతుంది. " (జుమా ప్రసంగం 12 ఆగష్టు1983, ఖుత్బాతే తాహిర్, సంపుటి 2, పుట 422)

శ్రోతలారా! హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫా పర్వతంపై నిలబడి అందరిని ఏకం చేసి ఈ పర్వతం వెనకాల ఒక పెద్ద సైన్యం ఉన్నది, అది మీపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నది అని నేను చెప్పినచో మీరు నా మాటను నమ్ముతారా? అని అడిగినప్పుడు అవును మేము నమ్ముతాము. ఎందుకనగా మేము ఎల్లప్పుడు నిన్ను సత్యవంతుడిగా చూశాము అని సమాధానం ఇచ్చారు. ఈ ఘటన ధార్మిక ప్రచారకులమైన మన అందరికి ఒక కార్యాచరణ. మనం ఎవరిని ఆహ్వానించినా కూడ వారు మనలను న్యాసవంతులుగా, సత్యవంతులుగా విశ్వసించునట్లుగా మనం మారాలి.

నిస్సందేహముగా మక్కాను జయించిన రోజున విజయంను సాధించిన తరువాత అందరిని క్షమించి వేయడం అనేది మనకు ఇస్లాం శాంతి, సామరస్యములను, మన్ననలను, క్షమాగుణంను , శ్రేయస్సును ఆశించునట్టి, ప్రజల మనస్సును జయించునట్టి ధర్మమని తెలుస్తుంది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అకాజ్, ముజన్న మరియు జుల్ ముజాద్ జాతరలకు వెళ్ళి ప్రచారం చేసిన విధానం నేడు మనకు వివేకవంతముగా ప్రచారం చేయమని తెల్పుచున్నది. అదే విధముగా ప్రతి సంవత్సరం వివిధ నగరాలలో , ప్రాంతాలలో నిర్వహించబడే పుస్తక ప్రదర్శనల సమయంలో జమాఅత్ పుస్తక ప్రదర్శనలను కూడ నిర్వహిస్తారు. కావున ఆయా ప్రాంతాలలో ధార్మిక ప్రచారకులు పూర్తిగా సంసిద్ధమై ప్రచార కార్యక్రమాలలో తప్పకుండా భాగస్వాములు కావలసిన అవసరం ఉన్నది.

ఇస్లాం శత్రువులు, ప్రముఖ ఖురైష్ నాయకులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రకరకాల ఆశలు చూపడం, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని తిరస్కరించడం మనం మన లక్ష్యంపై ఎల్లప్పుడు స్థిరముగా ఉండాలని నేర్పుతున్నది. ఈ ప్రపంచంలో పూర్తి స్థాయిలో అల్లాహ్ సామ్రాజ్యం స్థాపించబడనంత వరకు మనం అన్నిరకాల త్యాగాలకు సిద్ధముగా ఉండాలి. త్యాగాలు చేస్తూ పోవాలి.

ఫోనోగ్రాఫ్ నుండి అలికిడి వినబడుతుంది. కావున ప్రగల్భాలకు, గొప్పలకు పోకుండా మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను అన్వేషించండి.

ఫోనోగ్రాఫ్ ఆవిష్కరణ వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా సంతోషించారు. ఈ క్రమంలో ఒక ప్రచార పద్యంను కూడ వ్రాసారు. దానిని ప్రచారం కోసం చాలా గొప్ప మాధ్యమంగా పేర్కొన్నారు. శ్రోతలారా! నేడు ఈ ప్రపంచం సైన్స్ మరియు టెక్నాలజిలో చాలా అభివృద్ధి సాధించింది. రకరకాల నూతన అవిష్కరణలు చేస్తుంది. కావున ధార్మిక ప్రచారకులమైన మనం ఆయా సాధానాలను మన ప్రచారాలకు అనుకూలముగా మార్చుకుంటూ మన ప్రచార కార్యక్రమాలను కొనసాగించవలసిన అవసరం ఎంతైన ఉన్నది.

నేడు 5వ ఖలీఫాగారి శుభప్రదమైన కాలంలో మన ప్రియతమ ఇమాం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారి ఆదేశాలు మరియు సూచనల మేరకు పీస్ సింపోజియం, బుక్‌ఫేయిర్, సెమినార్‌లను నిర్వహించడం జరుగుతుంది. అదే విధముగా సోషల్ మీడియా ద్వారా ఉదాహరణకు య్యూటూబ్, ఫేస్‌బుక్, వాట్సఫ్, ట్విటర్ వంటి మాధ్యమాల ద్వారా అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం యొక్క శాంతిప్రదమైన బోధనలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయు పవిత్ర జిహాద్‌లో పాల్గొనడం మన బాధ్యతలను నెరవేర్చడమే కాకుండా మన అదృష్టముగా భావించదగిన మరియు సంతోషించదగిన సందర్భంగా చెప్పుకోవచ్చును. అంతేగాకా ఒక సఫలీకృత ధార్మిక ప్రచారకర్తగా తయారు చేసుకోవాలి. " నేను నీ ప్రచారంను భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను " అనే దైవవాణి పూర్తి గావించబడు తరుణంలో నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 5వ ఖలీఫా గారి శుభమైన కాలంలో జమాఅత్ ప్రచార కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయడం జరిగింది. ఏదో ఒక మాధ్యమం ద్వారా ప్రపంచపు ప్రతి అంచునకు ధార్మిక ప్రచార సందేశం చేరుతూనే ఉన్నది. ముసల్మానుల గౌరవంను నిలబెట్టుటకు, స్థాయిని పెంచుటకు రాత్రింభవళు కృషి చేయడం జరుగుతంది. తూర్పు పడమరలు, దక్షిణ, ఉత్తర ధృవాలు ఖండాలు, దీవులు అన్ని ప్రాంతాలకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారి మార్గదర్శకంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన అల్లాహ్ తాలా యొక్క ఈ చివరి మరియు సంపూర్ణ సందేశాన్ని ప్రజల హృదయాలలోకి చేరవేయుటకు కృషి చేస్తునే ఉన్నారు.

ఏదిఏమైనప్పటికి ఇస్లాం సత్యంను వ్యాపింపజేస్తాము.

ఎక్కడికి వెళ్ళవలసి వచ్చినను అక్కడికి వెళ్ళుతాము.

శ్రోతలారా! నేడు మనం ప్రపంచంలో ఏ ప్రాంతాన్ని చూసిన కూడ అన్ని చోట్ల మానవుడు ఆందోళనతో, అభద్రత భావంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కొన్ని చోట్ల తూర్పు పడమరల తగాదలు, ఉత్తర దక్షణంలో ఒకరు మరొకరితో పోరాటం చేయడం. ఎటు చూసిన అల్లరులు, అలజడులు, హత్యలు, దౌర్జన్యాలు చెలరేగుతున్నాయి. విద్వేషపు గోడలు నిటారుగా నిలుస్తున్నాయి. మహిళలు , పిల్లల భవిష్యత్తు పూర్తిగా భయాందోళనలో ఉన్నది. ప్రతి ఇళ్ళు, ప్రతి దేశం ఏదో ఒక దు:ఖంలో మునిగియున్నది. హత్యలు, రక్తపాతాలు ఎంతధారుణంగా కొనసాగుతున్నాయనగా వాటిని గూర్చి విన్న వారందరు స్పృహ కోల్పోతున్నారు. చెంగేజ్ ఖాన్, బక్త్ నసర్ లు కూడ ప్రపంచాన్ని గడగడలాడించారు. నెపోలియన్, హిట్లరు కూడ వ్యవస్థలను చిన్నా భిన్నం చేశాడు. **(7వ పేజీలో )**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz